PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 23, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 13 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే మిగతా..2లో

## తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు

ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు



2లో

ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు

ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలలన్నింటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం



2లో

- 16వ తేదీన విచారణకు హాజరు కావాలంటూ సమన్లు ఇచ్చిన సీబీఐ





## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?

రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న

చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ

మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ

వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్

అమరావతి: ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న ‘రంజాన్ తోఫా‘ సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ‘చంద్రన్న తోఫా‘ ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు మిగతా..2లో

# నా ధైర్యం మీరే .. నా బలం మీరే

- ★నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు. భుజాలపై మోస్తున్నారు
- ★కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు
- ★నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ
- ★ప్రయాణం మాత్రమే కాదు ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం



తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మిగతా..2లో

## పర్యాటకానికి పారిశ్రామిక హోదా.. అమరావతిలో క్రియేటివ్ సిటీ

అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నిర్ణయం

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్లు ప్రకటన



అభివృద్ధికి అటవీ శాఖ సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి

హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటుకు యోచన

5 ఎకరాల వరకు భూకేటాయింపు అధికారం కలెక్టర్లకు

అమరావతి: జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై కీలక దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల కల్పనలో అడ్డంకులను తొలగించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. మిగతా..2లో

## వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

- ➢రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సమీక్ష
- ➢వడదెబ్బ మరణాలు నివారించాలని స్పష్టమైన ఆదేశం
- ➢వైద్యంలో ఏఐ, టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని సూచన
- ➢108 అంబులెన్సులు వేగంగా చేరేలా చర్యలు చేపట్టాలి



అమరావతి: ఈసారి వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. వడగాలుల కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. అమరావతిలో రెండో రోజు కొనసాగుతున్న 6వ జిల్లాల కలెక్టర్ల సదస్సులో ఆయన వైద్యారోగ్యం, మిగతా..2లో

## తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

ముందు వరుసలో సీవీ ఆనంద్

- ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్న డీజీపీ శివధర్ రెడ్డి
- ముగ్గురు పేర్లతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసిన యూపీఎస్సీ

2లో



ఉన్నత స్థాయి కమిటీ

- జాబితాలో సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి

## ‘గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి’

- ❖తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉంది
- ❖గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి
- ❖గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు



హైదరబాద్: గ్యాస్ కొరత కారణంగా తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పడిన గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, మిగతా..2లో


## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం



2లో

- ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోంది
- ▶▶ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోంది

హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆయన్ను కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిగతా..2లో





2లో

## జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి

- ▶▶ కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ▶▶పెట్టుబడుల ఆకర్షణకు కలెక్టర్లకు సీఎం చంద్రబాబు 3సీ ఫార్ములా
- ▶▶స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకులు ఇస్తామని ప్రకటన

# నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే

చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం

- ★ఐలైన్ స్టూడియోను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, రానా
- ★హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే సాక్షాత్తు హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే అన్న సీఎం
- ★నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ





హైదరాబాద్: ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా ఉన్న నెట్‌ఫ్లిక్స్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చేసింది. హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. నెట్ ఫ్లిక్స్ వచ్చింది అంటే హాలీవుడ్ కూడా హైదరాబాద్‌కు వచ్చినట్టే అని సీఎం అన్నారు. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ‘నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు భారత్ ఫ్యూచర్ సిటీలో అవసరమైన స్థలం కేటాయించడానికి మిగతా..2లో

# దుబాయ్ డౌన్ టౌన్ పై డ్రోన్ దాడి..

### దుబాయ్ అల్ బదా నివాస ప్రాంతంపై డ్రోన్ దాడి

ఢిల్లీ: గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను ఉద్ధృతం చేస్తోంది. తాజాగా, దుబాయ్ సహా పలు గల్ఫ్ నగరాల్లో డ్రోన్ దాడులు, పేలుళ్లు సంభవించాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ప్రారంభించిన ఈ ప్రతిదాడులు ఇప్పుడు గల్ఫ్ దేశాల ఆర్థిక వ్యవస్థను, భద్రతను కలవరపెడుతున్నాయి.

తాజా దాడులకు సంబంధించిన కొన్ని వివరాలు:

దుబాయ్ డౌన్ టౌన్ లోని అల్ బదా నివాస ప్రాంతంలో డ్రోన్ పేలుడు జరిగినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ దాడితో ఆకాశంలో పొగ మేఘాలు కమ్ముకున్నాయి. అయితే ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని దుబాయ్ మీడియా తెలిపింది. మరోవైపు దుబాయ్ క్రీక్ హార్బర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని ఈ తెల్లవారుజామున ఒక డ్రోన్ ఢీకొట్టింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. దుబాయ్ తీరంలో ప్రయాణిస్తున్న ఒక కంటైనర్ షిప్ పై గుర్తుతెలియని క్షిపణి దాడి జరగడంతో స్వల్పంగా మంటలు చెలరేగాయి. షిప్పులోని సిబ్బంది అందరూ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. బహ్రెయిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని ముహర్రాక్ ద్వీపంపై ఇరాన్ చేసిన దాడితో భారీ మంటలు చెలరేగాయి. జెట్ ఫ్యూయల్ ట్యాంకులు ఉన్న ప్రాంతం కావడంతో ప్రజలంతా కిటికీలు మూసివేసి ఇంట్లోనే ఉండాలని అధికారులు హెచ్చరించారు. కువైట్ లో ఒక నివాస భవనాన్ని ఇరాన్ డ్రోన్ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. కువైట్ గగనతలాన్ని ఉల్లంఘించిన మరికొన్ని డ్రోన్లను తమ వైమానిక దళం కూల్చివేసినట్లు కువైట్ రక్షణ శాఖ తెలిపింది. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని డిప్లొమాటిక్ క్వార్టర్ (రాయబార కార్యాలయాల ప్రాంతం) లక్ష్యంగా వచ్చిన డ్రోన్‌ను సౌదీ దళాలు కూల్చివేశాయి. అలాగే తూర్పు ప్రాంతంలోని షైబా చమురు క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకున్న మరికొన్ని డ్రోన్లను కూడా కూల్చివేసినట్లు సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు..

# తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అగ్రరాజ్యం అమెరికాకు చమటలు పట్టిస్తున్నాయి. గత 12 రోజులుగా ఇరాన్‌పై చేస్తున్న దాడులకు అమెరికా మంచినీళ్లలా డబ్బు ఖర్చు చేస్తోంది. యుద్ధం మొదలైన మొదటి ఆరు రోజుల్లోనే డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఏకంగా 11.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. భారత కరెన్సీలో ఇది దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైమాటే. సెనేటర్లతో జరిగిన అంతర్గత సమావేశంలో రక్షణ శాఖ అధికారులు ఈ గణాంకాలను బయటపెట్టారు. గత నెల 28న యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధ సామగ్రిని అమెరికా ప్రయోగించింది. అయితే, క్షేత్రస్థాయిలో వాస్తవ ఖర్చు ఈ అంచనాల కంటే చాలా ఎక్కువగా ఉండొచ్చని సెనేటర్ క్రిస్ కూన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలు కనిపిస్తుండటంతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట మొదలుపెట్టింది. త్వరలోనే మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయింపులను కోరుతూ వైట్‌హౌస్ కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు పంపనుంది. ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ నిల్వలు నిండుకుంటున్నాయని, ప్రస్తుత యుద్ధం సైనిక శక్తిని మరింత కుంగదీస్తుందని కాంగ్రెస్ సభ్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇంధన సంక్షోభం తలెత్తకుండా చమురు నిల్వలను విడుదల చేసేందుకు కూడా అమెరికా సన్నాహాలు చేస్తోంది.

### అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం ఆగాలంటే..

### ఇరాన్ మూడు షరతులు!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న ఘర్షణకు ముగింపు పలకడానికి ఇరాన్ మూడు కీలక షరతులను ముందుకు తెచ్చింది. ఒకవైపు శాంతి కోసం ప్రతిపాదనలు చేస్తూనే, మరోవైపు తమపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఆ దేశ సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ షరతులను ప్రకటించారు. రష్యా, పాకిస్థాన్ దేశాధినేతలతో మాట్లాడిన తర్వాత ఆయన ఈ పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్, అమెరికా ప్రారంభించిన ఈ యుద్ధాన్ని ముగించాలంటే ఇరాన్ చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో తమ దేశంపై మళ్లీ దాడులు జరగకుండా కఠినమైన అంతర్జాతీయ హామీలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు షరతులను అంగీకరిస్తేనే శాంతి సాధ్యమవుతుందని ఆయన తేల్చిచెప్పారు. ఇరాన్ అధ్యక్షుడు శాంతి కోసం షరతులు విధిస్తున్న తరుణంలోనే ఆ దేశ సైన్యం నుంచి తీవ్ర హెచ్చరికలు వెలువడ్డాయి. ఇరాన్ సాయుధ దళాల ప్రతినిధి అలీ అబ్దుల్లా షెహ్రియారీ ప్రభుత్వ టీవీ ఛానల్‌లో మాట్లాడుతూ అమెరికాకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ అమెరికా తమ దేశంలోని పోర్టులపై దాడి చేస్తే, పర్షియన్ గల్ఫ్‌లోని ఏ ఒక్క పోర్టు, ఆర్థిక కేంద్రం, లేదా ఇతర ప్రాంతం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు. "మా ఓడరేవులపై దాడులు జరిగితే, ఈ రీజియన్‌లోని అన్ని పోర్టులు, రేవులు మా చట్టబద్ధమైన లక్ష్యాలుగా మారతాయి" అని ఆయన పేర్కొన్నారు. అంతేగాక తమ పోర్టులపై దాడి జరిగితే ఇప్పటివరకు చేసిన దానికంటే చాలా భారీ స్థాయిలో సైనిక చర్య చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని దేశాలు తమ భూభాగాల నుంచి అమెరికన్లను తరిమికొట్టాలని కూడా షెహ్రియారీ పిలుపునిచ్చారు. ఒకవైపు ఇరాన్ రాజకీయ నాయకత్వం శాంతి కోసం షరతులు పెడుతుంటే, మరోవైపు సైనిక నాయకత్వం తీవ్రమైన పరిణామాల గురించి హెచ్చరించడం పశ్చిమాసియాలో నెలకొన్న సంక్లిష్ట, ఉద్రిక్త పరిస్థితికి అద్దం పడుతోంది.

# వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజలు సొత్తు

అమరావతి: 2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ... 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పార్టీ అధినేత జగన్ వైసీపీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ఉత్తేజపూరిత ప్రసంగం చేశారు. పార్టీ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే ఈ పార్టీ పుట్టిందని జగన్ గుర్తుచేశారు. ఇచ్చిన ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయ దశను, దిశను మార్చివేసిందని ఆయన అన్నారు. 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించిందని... వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజల సొత్తు అని, మొదటి నుంచి తాను కేవలం ప్రజలను, దేవుడిని మాత్రమే నమ్ముకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు వైసీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. వైసీపీ అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందని ఆయన కార్యకర్తల్లో ధైర్యం నింపారు. తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి గుండెకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. 2011లో స్థాపించబడిన ఈ పార్టీ, 2019లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఎక్స్ వేదికగా కూడా ఆయన భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. "నా ధైర్యం మీరే.. నా బలం మీరే. నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు. ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు.

# కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసానికి ఈరోజు సీబీఐ అధికారులు వచ్చారు. మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వెళ్లిన సీబీఐ అధికారులు, ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరు కావాలని కోరుతూ ఆమెకు సమన్లు అందజేశారు. ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మందిని డిశ్చార్జ్ చేస్తూ సంచలన తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సీబీఐ మోపిన అభియోగాలు నిరాధారమని కోర్టు అప్పట్లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఇచ్చిన డిశ్చార్జ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు... ట్రయల్ కోర్టులో ఈడీ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించడంతో పాటు, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు కవితకు సమన్లు అందించారు. ఈ అంశంపై కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "ఈరోజు మధ్యాహ్నం సీబీఐ అధికారులు నాకు నోటీసులు అందజేశారు. దీనిపై నా లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నాను. చట్టంపై నాకు నమ్మకం ఉంది. విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను" అని పేర్కొన్నారు.

# తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి కమిటీ భేటీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

### యూపీఎస్సీ సిఫార్సు చేసిన ముగ్గురు అధికారులు:

సీవీ ఆనంద్ (1992 బ్యాచ్): ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న ఆయన, సీనియారిటీలో అందరికంటే ముందున్నారు. మే 2028 వరకు ఆయనకు సర్వీస్ కాలం ఉంది. వినాయక్ ప్రభాకర్ ఆప్టే (1994 బ్యాచ్): ప్రస్తుతం సెంట్రల్ డిప్యుటేషన్‌లో ఐబీ జాయింట్ డైరెక్టర్‌గా విధుల్లో ఉన్నారు. డాక్టర్ సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్): ప్రస్తుతం హోమ్ గార్డ్స్ అండ్ ట్రైనింగ్ విభాగంలో డీజీగా సేవలు అందిస్తున్నారు. సీనియారిటీ, రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం పరంగా సీవీ ఆనంద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఎక్కువ కాలం కేంద్ర సర్వీసుల్లో ఉండటం, రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనియారిటీకి ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆనంద్‌కే డీజీపీ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే సౌమ్య మిశ్రా పేరు కూడా పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేస్తూ మరో రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుత డీజీపీ బి. శివధర్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్నారు.

### పర్యాటకానికి పారిశ్రామిక హోదా..

# అమరావతిలో క్రియేటివ్ సిటీ

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి ప్రణాళికలకు అటవీ శాఖ అధికారులు సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, వారి తీరు మారాలని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

పర్యాటకానికి పెద్దపీట.. అమరావతిలో క్రియేటివ్ సిటీ

ఏపీలో పర్యాటక రంగానికి అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల హోటల్ గదులను సిద్ధం చేయాలని, హోమ్ స్టేలను ప్రోత్సహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు. పాపికొండలు, సూర్యలంకను మరో గోవాలా, గండికోటను భారత్‌కే గ్రాండ్ కాన్యన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను, కంభం చెరువు వంటి చారిత్రక ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి పర్యాటకులను ఆకర్షించాలని సూచించారు. కంటెంట్ క్రియేషన్‌ను ప్రోత్సహించేందుకు అమరావతిలో ఒక 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తామని, ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్దపీట వేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

అటవీ శాఖపై తీవ్ర అసంతృప్తి

అభివృద్ధి పనులకు అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. "పోలీస్ డిపార్ట్‌మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారింది కానీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మారలేదు. నాలుగోసారి సీఎంగా చేస్తున్నా, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి అటవీ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి" అని అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీశైలంలో భక్తులను అడ్డుకోవడం, బద్వేలులో ప్రాజెక్టులకు ఆటంకాలు కల్పించడం వంటి సంఘటనలను ప్రస్తావించారు. అటవీ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ల కిందే పనిచేయాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, నిబంధనలకు లోబడి పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అడ్డుపడవద్దని స్పష్టం చేశారు.

మౌలిక వసతులు, పరిశ్రమలే లక్ష్యం

రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు. స్టార్టప్‌లు, యువతలోని వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను మరింత క్రియాశీలం చేయాలన్నారు. జిల్లాల్లో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, తలసరి ఆదాయం పెంపుపై కలెక్టర్లు దృష్టి సారించాలని, వారి పనితీరును సమీక్షిస్తామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును సులభతరం చేసేందుకు, 5 ఎకరాల వరకు ఏపీఐఐసీ భూ కేటాయింపుల అధికారాన్ని కలెక్టర్లకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

మొదటి పేజి తరువాయి

ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు. పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు. ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు. తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

### వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

మొదటి పేజి తరువాయి

వేసవి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టెలను నిరంతరం నీటితో నింపాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలవుతున్న పశు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. వైద్యారోగ్య రంగంపైనా సీఎం పలు కీలక సూచనలు చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో వైద్య పరీక్షలు చేసే వ్యవస్థలను అందుబాటులోకి తేవడాన్ని అభినందించారు. తక్కువ ఖర్చుతో, సులభంగా తరలించగలిగే వైద్య పరికరాలను తయారు చేయాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు సైతం 108 అంబులెన్సులు వేగంగా చేరుకునేలా రూట్ ఆప్టిమైజేషన్ చేయాలని ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?

మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం

మొదటి పేజి తరువాయి

వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకెళ్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయం. గత రెండేళ్లుగా ఈ పథకానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోంది. సంస్థ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయి. 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ... ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 'అపాయింటెడ్ డే' ప్రకటించకపోవడం దుర్మార్గం. కార్మికులకు దక్కాల్సిన పదోన్నతులు, ఉద్యోగ భద్రత, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు వంటి హక్కులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం ఆర్టీసీపై సవతి తల్లి ప్రేమను చూపించకుండా.. తక్షణమే రూ.2,804 కోట్ల బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. కార్మికుల సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పక్షాన బలంగా వినిపిస్తాం. ప్రభుత్వం మెడలు వంచైనా పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేలా పోరాడుతాం" అని హరీశ్‌రావు అన్నారు

### జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి: కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం కేవలం సంబంధిత శాఖల పనే కాదని, ఇకపై జిల్లా కలెక్టర్లు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడిదారులను గుర్తించి, ఒప్పించి, వారికి అన్ని విధాలా సహకరించేందుకు 'కమిట్‌మెంట్, కన్విన్స్, కో-ఆపరేట్' అనే 3సీ ఫార్ములాను ఆయన నిర్దేశించారు. పెట్టుబడుల విషయంలో కలెక్టర్ల పనితీరును అంచనా వేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఆధారంగా ర్యాంకులు ఇస్తామని ప్రకటించారు. అమరావతిలో జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెండో రోజు పెట్టుబడులు, పర్యాటక రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పెట్టుబడులు వస్తేనే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల తలసరి ఆదాయం వృద్ధి చెందుతుంది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా చూడాలి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ప్రత్యేక అధికారులకు అప్పగించాం. ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులు యుద్ధ ప్రాతిపదికన జరగాలి" అని ఆదేశించారు. ఓర్వకల్లు, కొప్పర్తి వంటి ప్రాంతాలను ప్రధాన పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదని, అమర్ రాజా వంటి సంస్థలను కూడా వేధించి పంపించారని చంద్రబాబు విమర్శించారు. "గతంలో మేం హైదరాబాద్‌ను మోస్ట్ లివబుల్ సిటీగా, పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాం. ఇప్పుడు అదే తరహా ఎకో సిస్టమ్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్నాం" అని వివరించారు.

# 'గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి'

మొదటి పేజి తరువాయి

గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా గ్యాస్ బ్లాక్ మార్కెట్ కారణంగానే ఈ పరిస్థితి వచ్చినట్లు కనబడుతోందని, ఈ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఈ మేరకు సిలిండర్ల తీవ్ర కొరతను పరిష్కరించడానికి వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి హర్దీప్ సింగ్ పూరికి లేఖ రాశారు. ఎల్పీజీ సిలిండర్ లభ్యతపై పారదర్శక సమాచారాన్ని అందించడానికి రియల్-టైమ్ పబ్లిక్ డాష్‌బోర్డ్‌ను రూపొందించాలని ఆయన సిఫార్సు చేశారు చిన్న వ్యాపారాలపై అదనపు ఆర్థిక భారాన్ని నివారించడానికి వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లపై తాత్కాలిక ధరను నిర్ణయించి దానిని అమలు చేయాలన్నారు.

### తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్: తెలంగాణలో మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు ఉంటాయి. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలలన్నింటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. మధ్యాహ్న భోజనం సరిగ్గా మధ్యాహ్నం 12.30 గంటలకు పెడతారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఆ క్లాసుల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న స్కూళ్లు.. పరీక్షలు జరిగే రోజుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయి. పరీక్షలు లేని రోజుల్లో పరీక్షా ఆ స్కూళ్లు కూడా యథావిధిగా ఉదయం 8 గంటల నుంచి 12.30 గంటల వరకు పనిచేయాలి. ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులకు (ఇజూం) డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు.

# నా ధైర్యం మీరే .. నా బలం మీరే : వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'నా ధైర్యం మీరేడనా బలం మీరేడనాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదుడఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు.' అని పేర్కొన్నారు. మన పార్టీ ఆవిర్భవించి ఈరోజుకు 15 ఏళ్లు పూర్తి. 2011, మార్చి 12న పుట్టిన మన పార్టీ, ఈరోజుకి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇంకా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది. రాష్ట్రంలోనే కాదు, దేశ రాజకీయాల్లోనే ప్రబలంగా మన పార్టీ కనిపిస్తోంది. 15 సంవత్సరాల క్రితం ఈ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో పుట్టింది అనేది మనం ఒకసారి జ్ఞప్తి చేసుకుంటే.. ఆరోజు నల్లకాలువలో ఇచ్చిన ఒక మాట, మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, ఎదుగుదలకు కారణమైంది. ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులు మార్చింది. రాష్ట్రంలో దశ, దిశ మార్చింది. ఆ ఒక్క మాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంకురార్పణకు శ్రీకారం చుట్టింది. విలువలతో కూడిన రాజకీయాలు మర్చిపోయి ఉన్న పరిస్థితుల మధ్య.. విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుక, ఆ తర్వాత ఎదుగుదల కొనసాగింది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది ఒక్క జగన్‌ది మాత్రమే కాదు. కొన్ని కోట్ల మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులది. వైఎస్సార్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న నా కుటుంబ సభ్యులది అని నేను గర్వంగా చెబుతున్నాను.

# నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. 'ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను నిర్వహించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని...నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయం కూడా ఈ మహానగరం నుంచి కొనసాగించాలి' అని సీఎం అభిలషించారు. దేశంలో ముంబై తర్వాత హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను ముఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఐలైన్ స్టూడియో ప్రారంభంతో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్ విప్లవాత్మకమైన మార్పులకు ఈ స్టూడియో వేదిక కానుంది అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చేసింది

'ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ తరుణం వచ్చేసింది. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సరిపడా పరిమాణంలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణ కోసం స్థలం కేటాయిస్తాం. అవసరమైతే నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు రిలొకేట్ చేయాలి'అని సీఎం రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. 'ఒకప్పుడు బ్లాక్ అండ్ వైట్ నుంచి టెక్నోకలర్, అక్కడి నుంచి ఈస్ట్‌మన్ కలర్, తర్వాత 70 ఎంఎం, డాల్బీ, అక్కడి నుంచి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి తన మనసులో మాట బయటపెట్టారు.

నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ రెండూ గేట్‌వేలు

'ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్‌లో ఏర్పాటు కావాలన్నది మా ఆకాంక్ష. 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మీ పెట్టుబడులకు అన్ని విధాలుగా రక్షణ ఉంటుంది'అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. 'నెట్‌ఫ్లిక్స్ ప్రపంచానికి వినోదం అందించాలని చూస్తోంది. మేం ప్రపంచాన్ని సుసంపన్నం చేయాలని చూస్తున్నాం. మీకూ మాకు మధ్యన సారూప్యత ఉంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ ప్రపంచంలోని అన్ని సంస్కృతులను ప్రజలను ఆహ్వానిస్తుంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ రెండూ గేట్‌వేలుగా పనిచేయడానికి దోహదపడుతాయి'అన సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

### ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా నెట్‌ఫ్లిక్స్

'ప్రపంచవ్యాప్తంగా వీక్షకుల కోసం ట్యాలెంట్, కంటెంట్‌ను నెట్‌ఫ్లిక్స్ అందిపుచ్చుకుంటే, హైదరాబాద్ అవకాశాలు, ప్రపంచ నైపుణ్యతను కలిగి ఉంది. మనం వారధి లాంటివాళ్లం. మార్పును ఆశించే వాళ్లం'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'డీవీడీలను అద్దెకు సమకూర్చే స్థాయి నుంచి ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా నెట్‌ఫ్లిక్స్ ఎదిగింది. ఫుడ్, ట్రావెల్, వారసత్వం, సంస్కృతి విషయాల్లో ప్రజలు నెట్‌ఫ్లిక్స్‌ను, హైదరాబాద్‌ను ప్రేమిస్తారు. ప్రపంచ వీక్షకులకు తెలంగాణను విశ్వవ్యాప్తం చేయడంలో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ ఫెసిలిటీ ఎంతో ఉపయోగపడుతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 'నెట్‌ఫ్లిక్స్ ఈ మధ్య కాలంలో స్పోర్ట్స్‌పై దృష్టిని సారించింది. స్పోర్ట్స్‌లో ఈ సంస్థ అతిపెద్ద బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ కాబోతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

నెట్‌ఫ్లిక్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తాం

'తెలంగాణ ప్రభుత్వం కూడా అన్ని స్థాయిల్లో ట్యాలెంట్‌ను గుర్తించాలన్న లక్ష్యంతో క్రీడల పట్ల, క్రీడాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. మీకూ మాకూ ఎంతో సారూప్యత కలిగిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ - హైదరాబాద్ రెండూ కలిసి మంచి విజయాలను సాధించాలి'అని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. 'నెట్‌ఫ్లిక్స్‌కు తెలంగాణ స్వాగతం పలుకుతోంది. ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తాం. భారత్, తెలంగాణ భవిష్యత్తులో ప్రపంచస్థాయి వినోదాన్ని అందిస్తాయనడానికి ఈ కార్యక్రమమే ఒక నిదర్శనం. మనం కలిసి భవిష్యత్తుపై బలమైన ముద్ర వేద్దాం' అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐలైన్ స్టూడియో సీఈఓ జెఫ్ షపిరో, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, సినీ నటుడు, నిర్మాత రాణా దగ్గుబాటి, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతో పాటు నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



గోకవరం-నేటి సుబోదయం.:గోకవరం మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రంప ఎర్రం పాలెం, పెంటపల్లి, గోకవరం, కృష్ణుని పాలెం, తంటికొండ,కామరాజుపేట వివిధ గ్రామాలలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాయంలో ప్రజా రంజిక పాలన సాగింద అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఎన్నో కష్ట నష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలైన మంచి పాలన అందించారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగలేదని,ఓడిపోయమని కృంగిపోలేదని స్పష్టం చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, ప్రభుత్వాలు, ప్రజలు ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి పాలన వైపు చూసే విధంగా మంచి పాలన అందించారన్నారు. ముఖ్యమంత్రి హాయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయులు నిలిచిపోయయిన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని మహోత్తర సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రోజున కోట్లాది ప్రజల విశ్వాసానికి ప్రతిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మహిళా శక్తి దేశాభివృద్ధికి ఎంతో ముఖ్యం

### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: మహిళలు సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం న్యూఢిల్లీలోని సౌత్ అవెన్యూలో లోక్సభ సభ్యురాలు మంజుశర్మ నివాసంలో నిర్వహించిన రాష్ట్ర సేవికా సమితి మహిళాశాఖ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సేవికా సమితి మహిళలతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో ఉన్న పాత్రను ప్రశంసిస్తూ, మహిళా శక్తి దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు. మహిళా చైతన్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం అని పిలుపు నిచ్చారు. రాష్ట్ర సేవికా సమితి మహిళా శాఖ కార్యక్రంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఢిల్లీలో నిర్వాహకులకు అభినందించారు.

## హోటళ్లలో గృహ వినియోగ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పుట్టపర్తి పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో పుట్టపర్తి తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి, సి.ఎస్.డి.టి రామకృష్ణ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హోటళ్లలోని వంట గదులను పరిశీలించి, సిలిండర్ల వినియోగాన్ని తనిఖీ చేశారు.వాణిజ్య అవసరాల కోసం కేటాయించిన కమర్షియల్ సిలిండర్లకు బదులుగా, తక్కువ ధరకే లభించే గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లను వాడటం చట్టవిరుద్ధం. నిబంధనలు అతిక్రమించి గృహ వినియోగ సిలిండర్లను వ్యాపారాలకు ఉపయోగిస్తే అట్టి వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని, సిలిండర్లను అక్రమంగా మళ్లించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.వ్యాపార యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

## అంబేడ్కర్ భవనం 50 అడుగుల విగ్రహం & లైబ్రరీ నిర్మిస్తా

### జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ

కాకినాడ జిల్లా, జగ్గంపేట మార్చి 12 నేటి శుభోదయ :జగ్గంపేట హెడ్ క్వార్టర్ పోలవరం కాలువ వద్ద అంబేడ్కర్ భవనం 50 అడుగుల విగ్రహం డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తానని స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు బుధవారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ కులస్తులతో సమావేశం ఏర్పాటు చేసినారు అనంతరం మాట్లాడుతూ అంబేడ్కర్ భవనం కోసం మీరు ఎన్నో ఉద్యమాలు చేస్తున్నారు కానీ జగ్గంపేట నియోజకవర్గం లో అంబేడ్కర్ గారి భవనం ఏర్పాటు చేయడం నా బాధ్యత నేను తప్పనిసరిగా భవనంతో పాటుగా 50 అడుగుల అంబేడ్కర్ గారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నానని ఈ సమావేశంలో చెప్పినారు వాటితో పాటుగా జ్యోతుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ గారి పేరు మీదుగా ఒక డిజిటల్ లైబ్రరీని కూడా ఏర్పాటు చేస్తానని ఆ లైబ్రరీ ద్వారా ఎంతోమంది విద్యార్థులు విద్యావేత్తలు గా తయారవుతారని దానివలన సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని అంబేడ్కర్ గారు అంటే నాకు చాలా ఇష్టమని ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామంటే కారణం ఆయన కల్పించిన రాజ్యాంగమేనని అంబేడ్కర్ గారి భవనం 50 అడుగుల విగ్రహం డిజిటల్ లైబ్రరీ త్వరగా నిర్మిస్తానని ఎస్సీ నాయకులు సమక్షంలో బహిరంగంగా తెలియజేసినారు .ఈ కార్యక్రమం లో అంబేడ్కర్ భవనం పోరాట కమిటీ నాయకులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ పులి ప్రసాద్ దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు మురారి రవికుమార్ బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు లేబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ సాదే నరేంద్రబాబు పాల్గొని అంబేడ్కర్ గారి భవనం గత 20 సంవత్సరాల నుండి ఏ విధంగా అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అహర్నిశలు పోరాటం చేసారో వారి గురించి స్థానిక శాసనసభ్య లు వివరించినారు ఈ సమావేశంలో టీడీపీ ఎస్సీ నాయకులు గుడాల రాంబాబు, అధ్యక్షత వహించి నారు మాజీ ఎంపిపి దారా ఏసురత్నం, జగ్గంపేట మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, గొల్లపల్లి చక్రధర్ మరియునాలుగు మండలాల దళిత గళం టిడిపి నాయకులు,

## ఏలూరు జిల్లాలో వరదల నివారణకు పటిష్ట చర్యలు

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఎఫ్ ఎం బిఏపి కింద వరద నియంత్రణ చర్యలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం**

**- తమ్మిలేరు, ఎర్రకాలవ, కొవ్వాడ కాల్వల వరద రక్షణ పనులు ఇప్పటికే మొదలు**



ఢిల్లీ ,ఏలూరు, నేటి శుభోదయ ::: 2021-26 కాలానికి గాను వరద నియంత్రణ, సముద్ర కోత నిరోధక పనుల కోసం రాష్ట్రాలకు సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత "వరద నిర్వహణ, సరిహద్దు ప్రాంతాల కార్యక్రమం (ఎఫ్ ఎం బి ఏపి) "ను అమలు చేస్తోందని కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు. వరద నష్టాన్ని తగ్గించడం కోసం ఏలూరు సహా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ పథకాలు, కార్యక్రమాల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు గురువారం లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఎఫ్ ఎం బిఏపి కింద చేర్చడానికి ఇప్పటివరకూ ఆంధ్రప్రదేశ్ నుండి ఎటువంటి ప్రాజెక్టు ప్రతిపాదన అందలేదన్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన సర్వేలు నిర్వహించడంతో సహా వరద నిర్వహణ, కోత నిరోధక పథకాలను వారి ప్రాధాన్యత ప్రకారం రూపొందించి అమలు చేస్తాయన్నారు. కీలకమైన ప్రాంతాలలో వరదల నిర్వహణకు సాంకేతిక మార్గదర్శకత్వం, ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తోడ్పడుతుందని కేంద్ర మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు. ఏలూరు జిల్లాలోని తమ్మిలేరు, ఎర్రకాలవ, కొవ్వాడ కాల్వల వరద రక్షణ పనులపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి రూ. 470.71 లక్షల రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (ఎస్ డిఎంఎఫ్ ) ఉపయోగించి ఇప్పటికే ఈ కాలువలపై వరద నిర్వహణ పనులు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియచేసినట్లు స్పష్టం చేశారు. వరద నిర్వహణకు నిర్మాణేతర చర్యలలో భాగంగా, కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్లో 36 జల పరిశీలన కేంద్రాలను నిర్వహిస్తోందని, వాటిలో రెండు ఏలూరు జిల్లాలో ఉన్నాయన్నారు. అదేవిధంగా కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్లో 21 వరద అంచనా కేంద్రాలను కూడా నిర్వహిస్తోందని, వాటిలో ఒకటి ఏలూరు జిల్లాలో ఉందని తెలిపారు. వరద పీడిత గ్రామాల్లో వరద నిర్వహణ మరియు భద్రతా పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రెవెన్యూ మరియు అటవీ శాఖలు, జలవనరుల శాఖతో కలిసి వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వివరించారు.

## జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు అద్దాలు పంపిణీ

**17 తేదీన అనంతపురం ప్రెస్ క్లబ్ లో కంటి ఆపరేషన్లు ఉచితం**

**- శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం**

**- అనంతపురం సత్య సాయి జిల్లా ల లోని జర్నలిస్టులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోండి**


**- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి**



అనంతపురం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో వర్కింగ్ జర్నలిస్టులకు కంప్యూటర్ ప్రతిరోజు వార్తలు రూపంలో విపరీతంగా పని చేస్తుండడంతో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు కంటి సమస్యలు వస్తున్నాయి. వాటి సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యం సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు, వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువగా కంప్యూటర్లు చూడడం వల్ల డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు అందరూ కంటి సమస్యలు బాధపడుతున్నారని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చ వివరించారు. సత్య సాయి అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, పెనుకొండ, మడకశిర, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం, రాయదుర్గం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్, పామిడి అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి తెలిపారు. ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వారి పేర్లను నమోదు చేసుకోవాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. జిల్లాలోని రెండు జిల్లాల అనంత సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు. ఆసక్తి కలవారు ఈనెల15 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతో అనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరు. రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అడ్రస్. మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక 9849152149, 7386958666, షాకీర్ అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సెల్ ఫోన్ నెంబర్ 8074586699, విజయ రాజు కార్యదర్శి జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ కోడిమి జర్నలిస్ట్ కాలనీ అనంతపురం సెల్ నెంబర్ 9490062555.



## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల



గోకవరం-నేటిసుబోదయ.:రైతుల భూములపై పూర్తి హక్కు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆ దిశగా మండలంలో సూది కొండ గ్రామంలో రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను గురువారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రైతు భూమి అంటే రైతుకే సంపూర్ణ హక్కు ఉండాలని కూటమి ప్రభుత్వం స్పష్టమైన నిదానంలో ముందుకు సాగుతుందన్నారు.గత వైసిపి ప్రభుత్వ పాలనలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో రైతుల భూములు పై అనేక సందేహాలు,వివాదాలు ఏర్పడిందని విమర్శించారు. ఈ పాస్ పుస్తకం ద్వారా భూమి యాజమాన్యానికి సంబంధించిన వివరాలు పూర్తిగా స్పష్టంగా నమోదు అవుతాయని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలుకు తావు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితిలో ఉన్న వ్యక్తికి రక్తదానం

### రక్తదానం చేసిన పల్లా శ్రీరంగ , కాయపాటి నరేష్ యాదవ్, వాయల రంగముని



రక్తదానం చేస్తున్న పల్లా శ్రీరంగ

యాడికి మార్చి 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: బెంగళూరులోని రామయ్య మెమోరియల్ హాస్పిటల్ లో బోన్ మారో ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్న వ్యక్తికి అత్యవసరంగా ఏ పాజిటివ్ ప్లేట్లెట్లు ఎక్కించాలని వైద్యులు తెలియజేయడంతో పేషెంట్ తరపు బంధువులు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులను సంప్రదించారు. సమాచారం అందుకున్న ఫౌండేషన్ సభ్యులు తమ సభ్యులలో ఏ పాజిటివ్ కలిగిన తాడిపత్రి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పల్లా శ్రీరంగ కు, గుత్తి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాయపాటి నరేష్ యాదవ్ కు విషయం తెలియచేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ఇద్దరు సభ్యులు మరియు బాపనపల్లి గ్రామానికి చెందిన వాయల రంగముని వెంటనే ప్రయాణం అయి బెంగళూరులోని రామయ్య మెమోరియల్ హాస్పిటల్ కు చేరుకొని గురువారం ఉదయం తమ ఏ పాజిటివ్ ప్లేట్లెట్లను దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పేషెంట్ బంధువులు ఇంత దూరం ప్రయాణం చేసి వచ్చి ప్లేట్లెట్లను దానం చేసినందుకు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ఫౌండేషన్ లో రక్తదాన కార్యక్రమం కాక అనాథలకు అంత్యక్రియల కార్యక్రమం, నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేయడం, చెట్లను నాటి వాటిని సంరక్షించడం, ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించడం, విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందించడం తదితర సేవలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

## వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెరువు జమ్మలపాలెం నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 12 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాల మేరకు చెరువు జమ్ములపాలెంలో వైయస్సార్సీపీ నాయకులు జొన్నలగడ్డ మరియదాసు వైయస్సార్సీపి జెండా ఎగరవేయడం జరిగింది అనంతరం గ్రామంలో ఉన్న కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాల తో సత్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపీ నాయకులు జొన్నలగడ్డ మరియదాసు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,మరియు ప్రజలకు,అభిమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజల్లో నుంచి పుట్టి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న పార్టీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకోవడం గర్వకారణం.మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న వైయస్ జగనన్న కు అభినందనలు. ఇలాగే ప్రజల ఆశీస్సులతో పార్టీ మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాపట్ల వైయస్సార్సీపి మాజీ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి బాపట్ల జిల్లా సాధకర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాని ఒక రూపు రేఖలగా తీర్చిదిద్ది బాపట్లకి జిల్లా ఎంత అవసరమో ముందు చూపు ఆలోచనతో బాపట్ల ప్రజలకు నిస్వార్ధంగా పదవులు సైతం లెక్కచేయకుండా జిల్లా తెచ్చేంత వరకు రఘుపతి చేసిన కృషి మరువలేనిది అని బాపట్ల ప్రజలు రఘుపతి గారికి ఎప్పుడు రుణపడి ఉండాలని రాబోయే కాలంలో రఘుపతి గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని బాపట్ల అభివృద్ధి దిశగా మనందరం కృషి చేయాలని కొని ఆడారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు పళ్ళు పంపిణీ చేశారు.

## వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 24వ వార్డు నందు ఘనంగా వేడుకలను నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 12 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాల మేరకు 24వ వార్డు ఇమ్మడిశెట్టి వారి పాలెం లో వైఎస్ఆర్సిపి 24 వ వార్డు ఇంచార్జ్ మరియు వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ సంయుక్త కార్యదర్శి ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు నాయకత్వంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గారి ఆదేశాలు మేరకు వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బాపట్ల నందు ఘనంగా ఏర్పాటు చేయటం జరిగినది. దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ ల సాధన కోసం ఆయన పాదాలు చెంత 2011 మార్చి 12న పురుడు పోసుకున్న ప్రజల పార్టీని వైయస్సార్సీపి. ఈ పదహారేళ్ల ప్రయాణంలో అనేక పోరాటాలు విజయాలు మధ్య ప్రజల ఆశీర్వాదాలు తో వైఎస్ఆర్సిపి పార్టీ ఎంతో గొప్పగా ఎదిగింది. ఎన్నో సంఘటనలు, ఆటుపోట్లు ఎదుర్కొని విజయవంతంగా 16వ వసంతంలో కి అడుగుపెడుతున్న సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు పార్టీ ఆవిర్భావ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, వైయస్సార్సీపి లీగల్ సెల్ నాయకులు కంచర్ల రవికుమార్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగ సంయుక్త కార్యదర్శి ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, బసవయ్య, మలబండి పిచ్చయ్య, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు కోకిల గడ్డ చెంచయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్

**పార్టీ పదహారో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది.**



బాపట్ల నేటి శుభోదయమార్చి 12:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోన రఘుపతి గారి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాల పూర్తి చేసుకొని 16 సంవత్సరములోకి అడుగుపెడుతున్న సందర్భంలో బాపట్ల మండలం అడవి పంచాయతీ లో ఆదర్శనగర్ రామానగర్ సూర్యలంక హనుమంత నగర్ గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఈరోజు పాల్గొనడం జరిగింది రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని 2029 లో మళ్లీ ముఖ్యమంత్రిగా బాపట్ల నియోజకవర్గంలో కోన రఘుపతి గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నంత వరకు మా పోరాటం ఆగదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతవరకైనా పోరాడటానికి సిద్ధమేనని తెలియజేస్తూ కొక్కిలిగడ్డ చెంచయ్య బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా యువజన విభాగ అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య మరియు ఆదర్శనగర్ ముఖ్య నాయకులు కొండలు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బాపట్ల వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ16వ ఆవిర్భావ దినోత్సవం

**సందర్భంగా జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసింది ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి**



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 12:బాపట్ల జిల్లా బాపట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని పార్టీకి అండగా నిలుస్తున్న కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ ఉపసభాపతి మరియు వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త కోన రఘుపతి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి మరియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, బాపట్ల జిల్లా యువజన విభాగ మరియు విద్యార్థి విభాగ అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, సోహిత్ , వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ సంయుక్త కార్యదర్శి ఇమ్మడి శెట్టి శ్రీనివాసరావు ,పట్టణ మరియు మండల అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, వైయస్సార్సీపి లీగల్ సెల్ నాయకులు కంచర్ల రవి కుమార్, మరుపురోలు కొండలు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఇతర వార్డు స్థాయిలోని, పట్టణ స్థాయి నాయకులు, వార్డు పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, యువజన, విద్యార్థి, మహిళ, రైతు మరియు ఇతర విభాగాల నాయకులు పాల్గొన్నారు...

## వాగ్దేవి హై స్కూల్లో సరస్వతీ పూజ కార్యక్రమం



యాడికి మార్చి 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :మండలంలోని గుత్తి రోడ్డులో గల వాగ్దేవి హై స్కూల్ నందు గురువారం సరస్వతి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్కూల్ విద్యార్థుల సమక్షంలో అమ్మవారి ఫోటోను ఉంచి పండితుల వేదమంత్రాలు మధ్య పూజా కార్యక్రమం నిర్వహించారు. మరి కొన్ని రోజులలో ప్రారంభం కాబోతున్న పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించేలా విద్యార్థులందరిని పండితులు ఆశీర్వదించారు. మధ్యాహ్నం స్కూల్ విద్యార్థులందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భోజన కార్యక్రమం అనంతరం స్కూల్ విద్యార్థులు నృత్య ప్రదర్శన, ఆటపాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది..

## రాజకీయ లబ్ధి కోసమే జగన్ నీచ రాజకీయాలు

**రాజకీయ లబ్ధి కోసమే కూటమి ప్రభుత్వంపై దుష్టచారం. మహిళలకు రక్షణ లేదనటం దుర్మార్గం. ఆర్థిక వనరులు. ఆర్థిక వ్యవస్థ గురించి జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ప్రెస్ మీట్ లు పెట్టడం సిగ్గుచేటు. రైతులకు రైతు భరోసా రూ 20 వేలు ఇస్తున్నాము.**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ..**



నేటి శుభోదయ : అమరావతి మార్చి 12 అసెంబ్లీకి రాకుండా నాలుగు గోడల మధ్య జగన్ ప్రెస్‌మీట్‌లు పెట్టడం ఆర్థిక వనరులు ఆర్థిక వ్యవస్థ గురించి జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడటం సిగ్గుచేటని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేదని జగన్ అంటున్నటం దుర్మార్గమన్నారు కన్నతల్లికి, చెల్లికి జగన్ ఎంత రక్షణ కల్పించారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు జగన్ సొంత మద్యం బ్రాండ్ పెట్టి 30 వేలమంది మహిళల తాళిబొట్లు తెంపారని ఆయన మండిపడ్డారు సొంత చెల్లిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించి. ఇబ్బందులకు గురి చేయించిన జగన్ నేడు మహిళలకు రక్షణ లేదటం సిగ్గుచేటు అని ఆయన విమర్శించడం వైసీపీ నేతల వేధింపులపై చర్యలు తీసుకొని జగన్ కు మహిళల రక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన మండిపడ్డారు జగన్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిందని రీ సర్వే పేరుతో చాలామంది భూములు హద్దులు లేకుండా పోయే అని సర్వే రాళ్ల కోసం 700 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆయన విమర్శించారు ప్రజల ఆస్తులపై గత వైసిపి ప్రభుత్వం బొమ్మలు వేసుకుందని పేదలకు సంక్షేమ పథకాలను కుదించిందని, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్నామని ఆయన తెలిపారు రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నీచ రాజకీయాలు చేస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసమే తమ ప్రభుత్వంపై దుష్టచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ తమ కూటమి ప్రభుత్వంపై చంద్రబాబుపై విష ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు గత గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య కారణంగానే జల్ జీవన్ మిషన్. అమృత వంటి పథకాలు ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని ఆయన విమర్శించడం రాష్ట్రంలో అభివృద్ధి కోసం చంద్రబాబు లోకేష్ లో పెట్టుబడుల కోసం ఎంతో కష్టపడుతున్నారని ఆయన తెలిపారు అబద్ధాలు చెప్పేందుకే జగన్ మీడియా సమావేశం లో పచ్చి అబద్ధాలు చెప్పారని జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడం లేదని ఆయన తెలిపారు రైతులను మోసం చేసిన జగన్ రైతులపై ప్రేమ ఉన్నట్టు నాటకాలు ఆడుతున్నాడని రైతుల పేరుతో జగన్ రాజకీయాలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు జగన్ ప్రభుత్వంలో రైతుల భరోసా రూ 13500 ఇస్తామని చెప్పి. రూ 7500 మాత్రమే ఇచ్చారని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల భరోసా 20 వేల రూపాయలు రైతులకు ఇస్తున్నామని ఆయన తెలిపారు

## ఉద్యోగులకు ఏపీ సర్కార్ వరాలు

**2 నెలల పితృత్వ సెలవులు, ఐవీఎఫ్ రాయితీ**

**మూడో సంతానానికి పురుష ఉద్యోగులకు 2 నెలల పితృత్వ సెలవులు**


**– ఉద్యోగినుల కోసం చైల్డ్ కేర్ సెంటర్లు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు**

అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం, జనాభా నియంత్రణ విధానాలపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో తగ్గుతున్న జనాభా వృద్ధి రేటును పెంచే లక్ష్యంతో మూడో సంతానం పొందిన పురుష ఉద్యోగులకు ప్రయోగాత్మకంగా రెండు నెలల పాటు పితృత్వ సెలవులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఈ వివరాలు వెల్లడించారు. పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.మహిళా ఉద్యోగులకు అండగా ప్రభుత్వంమహిళా ఉద్యోగుల సౌకర్యార్థం కూడా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. 50 మందికి పైగా మహిళా సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో తప్పనిసరిగా చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళల కోసం పింక్ టాయిలెట్లు, షీ క్యాబ్స్ సేవలను మరింత విస్తృతం చేయనున్నారు. దీనికి తోడు రూ.172 కోట్ల వ్యయంతో 23 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లకు ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. ఒక్క విశాఖపట్నంలోనే మూడు హాస్టళ్లను నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో ప్రతి లక్ష పట్టణ జనాభాకు కనీసం ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఉండేలా చూడాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో బిడ్డకు రూ.25 వేల ప్రోత్సాహం అలాగే, సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ప్రభుత్వం అండగా నిలవనుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐవీఎఫ్ వంటి సంతాన సాఫల్య చికిత్సలకు రాయితీ కల్పించనున్నారు. రెండో సంతానం నుంచి రూ.25 వేల ఆర్థిక ప్రోత్సాహకాన్ని కూడా అందించాలని నిర్ణయించారు. మరోవైపు రాష్ట్రంలో అధికంగా ఉన్న సిజేరియన్ ప్రసవాలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం 67.5 శాతంగా ఉన్న సీ-సెక్షన్ల రేటును 40 శాతం కంటే తక్కువకు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఉద్యోగుల ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. పదవీ విరమణకు రెండేళ్లు ముందున్న సుమారు 50 వేల మంది ఉద్యోగులకు 'వెల్‌నెస్ లీవ్' పేరుతో సరికొత్త ప్రయోజనాన్ని ప్రకటించింది. దీని కింద ఉద్యోగులకు 15 రోజుల పాటు ప్రత్యేక సెలవుతో పాటు ఆరోగ్య పరీక్షల కోసం రూ.50 వేల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. వీటితో పాటు ప్రతి కుటుంబానికి సమగ్ర ఆరోగ్య బీమా అందించే 'సంజీవని', ప్రతి నాలుగో శనివారం 'ఆరోగ్య ఆంధ్ర ప్రజా వేదిక' వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులు వివరించారు.

## అప్పుల బాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య



పెద్దవడుగూరు మార్చి 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : చేనేత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న అవి క్షేత్రస్థాయిలో అంధక, గత ప్రభుత్వం అమలు చేసిన నేతన్న నేస్తం లాంటి పథకాలు అందక, పవర్ లూమ్ మగ్గాలతో పోటీ పడలేక, చేనేత మగ్గాలు ఆధునికరించుకోవడానికి అప్పులు చేస్తూ వాటిని ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యకు పాల్పడుతున్న చేనేత కార్మికుల సంఖ్య రోజు,రోజుకి పెరుగుతుంది. మండలంలోని విరుపాపురం గ్రామంలో నివసిస్తున్న చింతా సోమశేఖర్ అనే చేనేత కార్మికుడు అప్పుల బాధతో బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు తెలిపిన వివరాల మేరకు మృతుడు సోమశేఖర్ చేనేత మగ్గం నేస్తూ జీవనం కొనసాగించేవాడని, సోమశేఖర్ కి భార్య మరియు ఇద్దరు సంతానం కొడుకు, కూతురు ఉన్నారని, కుటుంబాన్ని పోషించడానికి మరియు మగ్గాన్ని ఆధునికరించుకోవడానికి అప్పులు చేశాడు అని తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుతం ముడి సరుకు ధరలు పెరగడం, కూలి గిట్టుబాటు కాకపోవడంతో ఏం చేయాలో తెలియక తనలో తను సతమతమవుతూ ఉండేవాడిని తెలిపారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన సోమశేఖర్ గ్రామ శివారులోని వంకలోకి వెళ్లి ఉరి వేసుకోవడం జరిగింది. అటు పక్క వెళుతున్న వ్యక్తులు గురువారం ఉదయం 11 గంటలకు చూసి బంధువులకు తెలియజేయడంతో సోమశేఖర్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందని తెలిపారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి తల్లడిల్లుతున్న వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని బంధువులు కోరుతున్నారు..




## అగ్నిప్రమాదం జరిగినప్పుడు తెలివిగా వ్యవహారించాలి



గుడివాడ, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అగ్నిమాపక కేంద్ర పరిధిలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఫైర్ మాక్ డ్రిల్లు నిర్వహించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశమని ఫైర్ అధికారి ఆంజనేయులు ఆ న్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు కాలేజీలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఏ విధంగా ప్రాణాపాయం లేకుండా బయటపడతారు అనే విషయాలను ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు. సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులకు అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై, ఏ. పి. గ్యాస్ వలన, ఎలక్ట్రికల్ పరికరముల వలన జరిగే అగ్నిప్రమాదాలపై




అవగాహన కల్పించడం జరిగిందన్నారు.కాలేజ్ లో అగ్నిప్రమాదం సంభవించినపుడు విద్యార్థిని విద్యార్థులు ఏవిధమైన భయపడకుండా క్రమపద్ధతిలో అసెంబ్లీ పాయింట్ లోకి రావాలని, విద్యార్థులు పొగ,మంటలలో చిక్కుకొన్నట్లైతే వారిని సురక్షితముగా రెస్క్యు పద్ధతిలో ఏవిదముగా బయటకుతీసుకొని రావాలి తదనంతరం వారికి కృత్రిమ శ్వాస కల్పించాలి అనే విషయాలను తెలియపరచడం జరిగిందని తెలిపారు.బట్టలకు మంటలు అంటుకొన్నట్లుయితే భయముతో పరుగెత్తరాదని అలా పరుగు పెట్టినప్పుడు మంటలు మరింత పెరుగుతాయని అక్కడ ఉన్న వారు వెంటనే స్టాప్ , డ్రాప్,రోల్ పద్ధతిని పాటించాలని కోరారు.

## ముస్లింసోదరులకు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం ఇఫ్తార్ విందు




గోకవరం-నేటిసుబోదయ.మండల కేంద్రమైన గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు విఫ్తార్ విందునుఅందించారు.మాజీ జడ్పీటీసీ పాలూరి బోసిబాబు,ప్రసాద్, డా.సల్మాన్,తేజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. భారతదేశం భిన్న మతాలకు, విభిన్న సంస్కృతులకు నిలయమని మనమంతా ఒకే తల్లి బిడ్డలమని గోకవరం జామియా మసీద్ లో టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు అన్నారు. ఈ సందర్భంగా బోసు బాబు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ఇటువంటి మాసంలో ముస్లిం సోదరులను స్నేహ పూర్వకంగా కలవడం ఎంతో ఆనందదాయకమన్నారు . ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ బోసుబాబు మాకు ఎప్పుడూ కుటుంబ సభ్యుడేనని ఆయన ఆత్మీయత మరువలేనిదని తెలిపారు. ఏ సమయంలోనైనా మాకు అందరికీ అందుబాటు లో ఉండేనాయకుడు బోసుబాబు అన్నారు.

## ఇద్దరు నకిలీ విలేకరుల అరెస్టు

హనుమాన్ జంక్షన్, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తిని బెదిరించి దౌర్జన్యంగా రూ.75వేలు వసూలు చేసిన ముగ్గురు నకిలీ విలేకరులపై బుధవారం జంక్షన్ స్టేషన్లో కేసు నమోదైంది. నిందితుల్లో ఇరు వురిని అరెస్టు చేసి నూజివీడు కోర్టుకు తరలించారు. ఎస్ఐ వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యూరు గ్రామానికి చెందిన శ్యామ్ రేషన్ బియ్యం సేక రించి చేపల మేతకు విక్రయిస్తుంటాడు. ఆ విధంగా సేకరించిన బియ్యం నిల్వను అడ్డం పెట్టుకొని ఈ నెల 6న జంక్షన్కు చెందిన సుధీర్, రవి,సురేష్ లు... శ్యామ్ ను బెదిరించి రూ.75 వేలు ఫోన్ పై చేయించుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. సుధీర్ పరారీలో ఉండగా, రవి, సురేష్ లను అరెస్టు చేసి నూజి వీడు కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు తెలిపారు.

## పనులు కల్పించకపోతే ఉద్యోగాలు ఎందుకు

**మండలంలో మేట్స్ లేరా అన్నింటికీ మౌనమే సమాధానం ఉపాధి సిబ్బందిపై మండిపడ్డ పిడి**



పులిచెర్ల, మార్చి 12,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం పులిచెర్ల ఉపాధి హామీ పథకం కార్యాలయంలో గురువారం డ్వామా పిడి రవికుమార్ ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిడి రవికుమార్ మాట్లాడుతూ మండలంలో ఉపాధి పనుల కల్పనలో ఎందుకు వెనుకబడుతున్నారు ప్రశ్నించగా, హార్టికల్చర్ పనులు కల్పిస్తున్నామని సిబ్బంది సమాధానం చెప్పడంతో హార్టికల్చర్ కూడా ఒక పనేనా , హార్టికల్చర్ పనికి ఎఫ్ఏ లు, టి ఏ లు, ఈసీ, ఏపీవో అవసరమా...? అంటూ చెప్పడంతో సిబ్బంది మౌనం దాల్చారు. ఎన్ఎంఎస్ యాప్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎందుకు వాడుతున్నారు, ఈ యాప్ మేట్స్ వాడాలి కదా, ప్రతివారం మూడు రోజులు టెలి కాన్ఫరెన్స్ లో అన్ని వివరాలు చెబుతున్న పట్టించుకోరా ఎందుకు నిర్లక్ష్యమంటూ అసహనం వ్యక్తం చేశారు. మండలంలో శ్రామికుల పని దినాలు టార్గెట్ మేరకు ఎందుకు కల్పించలేకపోతున్నారు. ఇబ్బందులు ఏమిటి. ప్రశ్నించగా. మౌనమే జవాబు అయింది.. ఇలా అయితే చర్యలు తప్పవని పనులు కల్పించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు అనంతరం పలు విషయాల గురించి వివరించారు ఈ సమావేశంలో ఏపీవో సౌభాగ్యవతి. ఈసీ కృష్ణ, టి ఏ లు జ్యోతి రెడ్డి, మహేంద్ర, కీర్తి, సుభాషిణి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


## ప్రజలందరిపై లూర్దుమాత ఆశీస్సులు ఉండాలి

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-వెన్ననపూడి లూర్దుమాత ఉత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.**

**-ప్రతి ఏటా ఉత్సవాల నిర్వహణకు తన సంపూర్ణ సహకారం ఉంటుంది.**

**-ఉత్సవాల విజయవంతానికి సహకరించిన... ఎమ్మెల్యే రాముకు ఆత్మీయ సత్కారం చేసిన...చర్చి పెద్దలు,ఫాదర్లు**



గుడివాడ మార్చి 12: మహిమాన్వితమైన లూర్దుమాత దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. నందివాడ మండలం వెన్ననపూడి గ్రామంలో గత మూడు రోజులుగా ఎంతో వైభవంగా జరుగుతున్న లూర్దుమాత ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే రాము బుధవారం రాత్రి పాల్గొన్నారు. ముందుగా గ్రామ సెంటర్లో చర్చి పెద్దలు ఎమ్మెల్యే రాముకు స్వాగతం పలికారు. చర్చి ప్రాంగణంలోనీ విశ్వాసులకు అభివాదాలు చేస్తూ ఎమ్మెల్యే రాము ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఫాదర్ కరుణాకర్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము చర్చి ప్రాంగణంలోని మరియమాత, ఏసుక్రీస్తు స్వరూపాలకు నమస్కరిస్తూ ప్రార్థనలు చేశారు. ఉత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన లూర్దుమాత ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా ఉత్సవాలకు వేలాదిమంది



భక్తులు వచ్చి వారి కోర్కెలను లూర్దుమాత విన్నవించుకున్నారన్నారు. వారి కోర్కెలన్నీ తీర్చి ప్రజలందరికి లూర్దు మాత సుఖసంతోషాలు శాంతిని అనుగ్రహించాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. దశాబ్దాలు చరిత్ర ఉన్న ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయని, ప్రతి ఏట ఉత్సవాల నిర్వహణకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ఎమ్మెల్యే రాముకు ఫాదర్లు, చర్చి పెద్దలు ఆత్మీయ సత్కారం చేయగా ఆర్.సి.యం ఫాదర్లు, క్రైస్తవ మత గురువులు ఎమ్మెల్యే రాముకు ఆశీర్వాద ప్రార్థనలు అందించారు. ఉత్సవాల ముగింపు వేడుకల్లో నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, వేణు, ఏసుపాదం, సింగాలరాధాకృష్ణ, సాల్మన్ రాజ్, దాసు, రాజేష్, సూరపనేని సురేష్, కోనేరు వెంకటేశ్వరరావు,సూరపనేని,బాబురావు,అరవ బాబి, గూడపాటి ఫ్రాన్సిస్,సింగవరపు జ్యోజి బాబు, అరవ బర్నబాస్,నరసాపురపు రంగబాబు, సూరపనేనిసుబ్రమణ్యం, సాంబశివరావుమొవ్వ రాజా, సూరపనేని, శ్రీనివాసరారావు సూరపనేని చలమయ్య, తమ్మలాల రాంబాబు, జక్కుల రాజు,దొడ్డవరపు కార్తీక్,దాసరి పండు,సూరపనేని మోహన్ కృష్ణ, గోగులపాటి నరేష్,తమ్మలాల ఈశ్వరరావు,వీర బత్తిన అబ్రం, గూడపాటి సుబ్బారావు , కర్ర రాజు, బొడ్డు బన్ను, మేడేపల్లి చిన్ని,వీర బత్తినజోసెఫ్ తంబి, చేబ్రోలు పండు,పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు, చర్చి పెద్దలు, వెన్ననపూడి గ్రామ పెద్దలు, చర్చి అనుబంధ విభాగాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఆడబిడ్డలకు వరం

**-వైద్య అధికారులు**

**-స్లాటర్‌పేట, బేతవోలులో హెచ్. పి. వి. వ్యాక్సినేషన్...**




గుడివాడ, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :గర్భాశ య క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఆడబి డ్డలకు వరమని యూపీహెచ్సి మెడికల్ అధికారులు అన్నారు. గురువారం స్థానిక స్లేటర్ పేట, బేతవోలులోని యూపీహెచ్ సి లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కేజియ, డాక్టర్ సుష్మ,పీపీ యూనిట్ డాక్టర్ శ్వేత హెచ్ పీవీ వ్యాక్సిన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సిబ్బంది బాలికలకు హెచ్. పి. వి.టీకాలు వేశారు.హెచ్. పి. వి. (హ్యూమన్ పాపిల్లోమావైరస్) టీకా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్లను నివారించడంలో అత్యంత ప్రభావవంతమైనదని మెడికల్ అధికారులు తెలిపారు.ముఖ్యంగా 9-14 ఏళ్ల బాలికలకు లైంగిక క్రియాశీలతకు ముందు టీకా వేయించడం వల్ల 97శాతం వరకు రక్షణ లభిస్తుందని మెడికల్ అధికారులు స్పష్టం చేశారు.అనేక గర్భాశయ క్యాన్సర్లను టీకా 97 శాతానికి పైగా నిరోధిస్తుందని మెడికల్ అధికారులు కేజియా, సుష్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## యువత నైపుణ్య శిక్షణలో 'టాటా స్ట్రైవ్' సహకారం

**సంస్థ ప్రతినిధులతో ఎమ్మెల్యే రాము సమావేశం**

**అత్యాధునిక శిక్షణతో పాటు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం: డెవలప్మెంట్ హెడ్ రాజశ్రీ ముఖర్జీ**

**-11 ఏళ్లుగా 'టాటా స్ట్రైవ్' దేశంలో లక్షలాది మంది జీవితాల్లో వెలుగు నింపింది: రాజశ్రీ ముఖర్జీ**

**--గుడివాడలో పర్మినెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి:ఎమ్మెల్యే రాము**

**-సాంకేతిక, ఒకేషనల్ విభాగాల్లో అంతర్జాతీయ శిక్షణ ఈ సంస్థ ప్రత్యేకత: ఎమ్మెల్యే రాము**

**=టాటా స్ట్రైవ్' ఏర్పాటుతో యువతకు ఎంతో మంచి జరుగుతుంది:ఎమ్మెల్యే రాము**




గుడివాడ మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) దేశంలో ప్రాముఖ్యమైన టాటా కంపెనీలకు చెందిన అనుబంధ సేవా సంస్థ 'టాటా స్ట్రైవ్' స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గుడివాడలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఆ సంస్థ ప్రోగ్రామ్ డెవలప్మెంట్ హెడ్ రాజశ్రీ ముఖర్జీ, అసోసియేట్ లీడ్ సంతోష్ డోంగ్రిలతో గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం సాయంత్రం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా భౌగోళిక విశిష్టత, గుడివాడ ప్రాముఖ్యత తదితర అంశాలను ఎమ్మెల్యే రాము అధికారులతో కలిసి'టాటా స్ట్రైవ్' ప్రతినిధులకు వివరించారు. 11 ఏళ్లుగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో 'టాటా స్ట్రైవ్' సాధించిన ప్రగతిని ముఖర్జీ, డోంగ్రి సమావేశంలో వివరించారు. అనంతరం ప్రోగ్రామ్ డెవలప్మెంట్ హెడ్ రాజశ్రీ ముఖర్జీ మీడియాతో మాట్లాడారు. దేశంలో యువ శక్తికి కొదవలేదని, వారికి సాంకేతిక సహకారం అందించి, ఆధునిక పద్ధతుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు 'టాటా స్ట్రైవ్'స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పనిచేస్తుందన్నారు. విద్యార్హతలకు తగ్గట్టుగా 12 విభాగాల్లో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటుగా, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. త్వరలో గుడివాడలో 'టాటా స్ట్రైవ్' అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... భారతదేశంలో గర్వించదగ్గ సంస్థల్లో ఒకటైన టాటా కంపెనీలకు చెందిన 'టాటా స్ట్రైవ్' స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గుడివాడలో ఏర్పాటు చేసినందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా మన గలిగేలా అత్యాధునిక సాంకేతిక పద్ధతుల్లో, మూడు నెలల వ్యవధిలోని శిక్షణ ఇవ్వడం ఈ సంస్థ ప్రత్యేకత అన్నారు.సాంకేతిక, ఒకేషనల్ విభాగాల్లో చదువుకున్న , చదువుకొని వారికి వేరు వేరుగా విభిన్న పద్ధతుల్లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వడం ఈ సంస్థ ప్రత్యేకత అని తెలిపారు.ఈ సంస్థ గుడివాడలో ఏర్పాటు అయితే ప్రతి ఒక్కరికి ఎంతో మంచి జరుగుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. టాటా సంస్థల సహకారంతో పాటుగా, సిఎస్ఆర్ నిధులతో గుడివాడలో ఏర్పాటు అయ్యే 'టాటా స్ట్రైవ్' స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో అత్యాధునిక మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన చెప్పారు.ప్రతిష్టాత్మకమైన సంస్థ గుడివాడలో ఏర్పాటు అయ్యేలా సహకరిస్తున్న టిసిఎస్ హెడ్ కిరణ్ గుప్తా, ఎఫిషెన్సీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ వెనిగండ్ల సుఖదలకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, తాసిల్దార్ కిరణ్ కుమార్, ఎండిఓ విష్ణు ప్రసాద్, మున్సిపల్ ఎంఈ ప్రసాద్, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, వెనిగండ్ల ఫౌండేషన్ సభ్యులు వినయ్ , మరియు గుడివాడ నియోజకవర్గం పి.4 టీం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మరువలేని మహా మనిషి కేఎన్ఆర్

**-ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సి. శ్రీనివాస్ బాబా**

**-ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కేఎన్ఆర్ 70వ జయంతోత్సవ**



విజయవాడ, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బీసీ వర్గాలకు మరువలేని మహామనిషి కృష్ణాజిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దివంగత కుక్కల నాగేశ్వరరావు అని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తిరుపతి తిరుమల దేవస్థాన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు. కృష్ణాజిల్లా మాజీ చైర్మన్ దివంగత డా. కుక్కల నాగేశ్వరరావు 70 వ జయంతోత్సవ సందర్భంగా హైకోర్టు మాజీ ఏజీపీ డొక్కు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదిగిన కె. ఎన్.ఆర్. ఎంతోమంది యువతి, యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. చిరుద్యోగి గా విశాఖపట్నం వెళ్ళిన ఆయన వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే "ఎస్కే షిప్పింగ్ సంస్థ"ను స్థాపించారన్నారు. తాను ఎదగడమే కాక స్వయంకృషితో ఎదిగే అనేక మందికి ఆర్థిక, అంగ బలం, తోడ్పాటు అందించిన అద్వితీయ వ్యక్తిత్వం కె.ఎన్.ఆర్. దే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి వ్యాపారంలో ఎదిగిన తన కులాన్ని మర్చిపోకుండా బీసీ, యాదవ సంఘ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారని పేర్కొన్నారు. కృష్ణాజిల్లా నుంచి విశాఖకు ఎవరు వెళ్లినా వెంటనే ఆదరించి తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు కేఎన్ఆర్ అని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ కన పరిచే కేఎన్ఆర్ "ఉత్తమ గో సంరక్ష అవార్డు" అందుకున్నారన్నారనీ ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ గా అద్వితీయంగా పనిచేసిన కేఎన్ఆర్ దేశంలోనే కృష్ణా జిల్లాలో అభివృద్ధిలో విఅగ్రగామిగా నిలిపారని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరిపర్తి సాంబశివ రావు, తేజా రఘునాథ్ బాబు, సాయి రవి తేజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో రూ.100 కోట్లతో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్ ప్రాజెక్ట్

**పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ముంబయిలో అవగాహన ఒప్పందం**



అమరావతి, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరో కీలక అడుగు వేసింది. విశాఖపట్నంలో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ అభివృద్ధి కోసం మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్‌తో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ముంబయిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పో-2026 వేదికగా పర్యాటక శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా, వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వృద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్క్ మరియు రిసార్ట్ విస్తరించి ఉండేలా ప్రణాళికలు రచించామన్నారు. ఇందులో 100 గదుల (కీస్ ) సామర్థ్యం కలిగిన విలాసవంతమైన రిసార్ట్ ఉంటుందని, సుమారు 300 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. "మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రధాన కేంద్రంగా 2017లో ప్రారంభమైన మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్, వినోద రంగంలో దాదాపు తొమ్మిదేళ్ల అనుభవం కలిగి ఉంది. మోడర్న్ గ్రూప్ ఆధ్వర్యంలో వీరు 'మస్తీ ల్యాండ్' బ్రాండ్‌తో అమ్యూజ్‌మెంట్ పార్కులు, గేమింగ్ జోన్లు, రెస్టారెంట్లు మరియు రిసార్టులను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ఈ రంగంలో 40 ఏళ్లకు పైగా విశేష అనుభవం ఉందని" మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖపట్నం నగరం గ్లోబల్ కోస్టల్ టూరిజం హబ్‌గా వేగంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. నగరంలో మెగా అమ్యూజ్‌మెంట్ పార్కులను ఏర్పాటు చేసేందుకు పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 'కొత్త ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 20242029' ప్రకారం ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అన్ని అనుమతులను త్వరితగతిన మంజూరు చేయనుందన్నారు. ఈ విధానం కింద 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక టారిఫ్‌ల ప్రకారం విద్యుత్ సరఫరా, 100 శాతం నెట్ ఎస్జిఎస్టి రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

# నేటి నుంచి శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు



బాపట్ల నేటి శుభోదయ (రవి కిరణ్)మార్చి 12 బాపట్ల పట్టణం ఆర్టీసీ పాత బస్టాండు వద్ద వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయము నందు, విశ్వవసు నామ సంవత్సర ఫాల్గుణ మాస బహుళ ఏకాదశి ఆదివారం స్వామివారి వార్షిక 55వ ప్రతిష్ట మహోత్సవం త్రయహ్నిక దీక్షగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున ఈ మహోత్సవాలలో యావన్మంది భక్తులు ధన వస్తురూపమైన స్వామి వార కైంకర్యములకు సహకరించి, స్వామివారి పూజా కార్యక్రమాల యందు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. 13న స్వామి వారి పంచామృతాభిషేకం, 14న స్వామి వారి కళ్యాణం, పుష్పయాగం, 15న శాంతి హోమం పూర్ణాహుతి ,అన్న సంతర్పణ,ఉంజల్ సేవలు జరుగుతాయని కమిటీ సభ్యులు, అర్చకులు జె.సోమయ్య, వి.శ్రీనివాసరావు, కె.మోహన శ్రీనివాస్, వి.సత్యంబాబు, వి.ఆర్.భార్గవలు తెలిపారు.

**సాల నాని,జ్యోతుల సత్యవేణి,మూడెడ్ల ఉమా,రమీజా,హారిక,సురేఖ,సంధ్య, తదితరులు పాల్గొన్నారు**



**నేటి నుంచి శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు**

బాపట్ల నేటి శుభోదయ (రవి కిరణ్)మార్చి 12 బాపట్ల పట్టణం ఆర్టీసీ పాత బస్టాండు వద్ద వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయము నందు, విశ్వవసు నామ సంవత్సర ఫాల్గుణ మాస బహుళ ఏకాదశి ఆదివారం స్వామివారి వార్షిక 55వ ప్రతిష్ట మహోత్సవం త్రయహ్నిక దీక్షగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున ఈ మహోత్సవాలలో యావన్మంది భక్తులు ధన వస్తురూపమైన స్వామి వార కైంకర్యములకు సహకరించి, స్వామివారి పూజా కార్యక్రమాల యందు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. 13న స్వామి వారి పంచామృతాభిషేకం, 14న స్వామి వారి కళ్యాణం, పుష్పయాగం, 15న శాంతి హోమం పూర్ణాహుతి ,అన్న సంతర్పణ,ఉంజల్ సేవలు జరుగుతాయని కమిటీ సభ్యులు, అర్చకులు జె.సోమయ్య, వి.శ్రీనివాసరావు, కె.మోహన శ్రీనివాస్, వి.సత్యంబాబు, వి.ఆర్.భార్గవలు తెలిపారు.


# లోకేష్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-పోలుకొండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**-పాఠశాలల అభ్యున్నతికి దాతల సహకారం అభినందనీయం: ఎమ్మెల్యే రాము**

**-ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాణిస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు**



నందివాడ, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ లో పాఠశాల విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులతో విద్యావ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిలో దాతలు అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో ప్రభుత్వ సర్వ శిక్ష అభియాన్ నిధులు రూ.22 లక్షలు, దాతల సహకారం రూ. ఆరు లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి రూ.13 లక్షల విలువ చేసే స్థలాన్ని వితరణగా ఇవ్వడంతో పాటుగా, నిర్మాణానికి మరో రూ.2 లక్షలు అందించిన దాత సూరపనేని రాంప్రసాద్ ను, మరియు అదనపు తరగతుల గదుల నిర్మాణంలో భాగస్వామ్యం అయిన దాతలను అభినందిస్తూ ఎమ్మెల్యే రాము సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ఉత్సాహంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాము సందడి చేశారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కొత్త ఒరవడితో విద్యావ్యవస్థ ముందుకు సాగుతుందన్నారు. చక్కటి ప్రణాళికలతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న వసతులతో ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ విద్యా వ్యవస్థలను నాశనం చేస్తే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు.విజన్ ఉన్న నాయకులు పాలిస్తే ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో సీఎం చంద్రబాబు ప్రత్యక్షంగా చూపిస్తున్నారని కొనియాడారు. డీఎస్సీ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, డి.సీ చైర్మన్ బొమ్మనబోయిన ఏసుబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుర్మా శ్రీనివాసరావు,లక్ష్మీ పురం శ్రీనివాసరావు, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ, ఎంపీటీసీ పీట్టా విశ్రాంతమ్మ,ఉప్పల వెంకటేశ్వరరావు,ఆరేకపూడి రామశాస్త్రిలు, తమ్మారెడ్డి శ్రీనివాసరావు, పొట్లూరి కృష్ణారావు, అందుగుల యేసు పాదం, సింగాల రాధాకృష్ణ, సింగవరపు ప్రభాకర్,ఎవశీ శ్రీనివాస్ , పలువురు గ్రామ పెద్దలు, మండల ప్రముఖులు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# శభాష్ మంత్రి దుర్గేష్

**-పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు**

**-ముంబయి పర్యటనలో క్రియాశీలకంగా వ్యవహరించి ప్రతిష్టాత్మక సంస్థతో ఎంఓయూ కుదుర్చుకున్నందుకు మంత్రి దుర్గేష్ కు ప్రత్యేక అభినందనలు**

**-అమరావతిలో 'క్రియేటివ్ సిటీ' ఏర్పాటుకు ముందడుగు**



అమరావతి, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) వెలగపూడి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భాగంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ముంబయి పర్యటనలో రాష్ట్ర పర్యాటక రంగ ప్రగతి కోసం మంత్రి కందుల దుర్గేష్ చూపిన చొరవను కొనియాడుతూ, "శభాష్ దుర్గేష్.. వెల్ డన్, కీప్ ఇట్ అప్" అంటూ ప్రశంసలు కురిపించారు. వివరాల్లోకి వెళ్తే ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో పాల్గొన్న విశేషాలను మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి కల్పించిన పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024-29, ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు సమగ్రంగా వివరించానని తెలిపారు. ఈ క్రమంలో ప్రముఖ సంస్థ 'మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు ఏపీ పర్యాటక రంగ పురోగతి పట్ల ఆకర్షితులై విశాఖపట్నంలో రూ. 100 కోట్లతో అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేసేందుకు అప్పటికప్పుడు అక్కడే ఎంఓయూ కుదుర్చుకున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు.సినిమా రంగం మరియు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ. ఐ.) వినియోగంపై 'యూరోస్' సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానన్నారు. ఈ సంస్థ ప్రతినిధులు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే ఒక పర్యాయం వీరితో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించినట్లు గుర్తు చేశారు.

**అమరావతి - గ్లోబల్ హబ్:**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా 'క్రియేటివ్ ఎకానమీ'దేనని స్పష్టం చేశారు. ఈ దిశగా అమరావతిలో ఒక భారీ 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఏఐ ఫిల్మ్ ఇండస్ట్రీ, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ కంటెంట్ సృష్టికి వేదికగా ఉంటుందన్నారు.అమరావతిని గ్లోబల్ క్రియేటివ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని, పర్యాటక మరియు సాంస్కృతిక రంగాల్లో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని మంత్రి దుర్గేష్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

# పులిచెర్ల ఉపాధి సిబ్బందికి పడింది విజిలెన్స్ దెబ్బ

**45 లక్షలు రికవరికి ఆదేశాలు**

**దిక్కు తోచని స్థితిలో టి ఏ లు, ఎఫ్ ఏ లు**



పులిచెర్ల, మార్చి 12,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండల ఉపాధి హామీ సిబ్బందికి విజిలెన్స్ దెబ్బతో దిక్కు తోచని స్థితికి చేరిపోయారు. 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు మండలములో 25 గ్రామపంచాయతీలో దాదాపు రూ 16 కోట్లు ఉపాధి పనులు చేశారు. ఈ పనులలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కేంద్ర విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు, గత సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు రెండు పర్యాయాలు మండలంలో ఉపాధి పనులను తనిఖీ చేశారు. ఈ పనులలో నిబంధనలు అతిక్రమించి పెద్ద ఎత్తున పనులు చేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఒక పంచాయతీలో అయితే ఫారం పాండ్స్ నిచ్చిన లాగా పనులు చేసినట్టు గుర్తించడం ఇంకో పంచాయతీలో పని రామయ్య భూములో మంజూరైతే రామచంద్రయ్య భూమిలో పనిచేయడం జరిగింది. భువన యాప్ ఇష్టారాజ్యంగా తీసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించి నివేదికను పై అధికారులకు పంపారు ఈ నివేదికన పరిశీలించిన ఉన్నత స్థాయి అధికారులు. ఉపాధి సిబ్బంది నుంచి రూ దాదాపు 45 లక్షలు రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం సాయంకాలం ఎంపీడీవో కు నివేదికను పంపారు. నివేదిక ప్రకారం పనులు పరివేక్షించే ఇంజనీర్ కు దాదాపు 12 లక్షలు రికవరీ ఆదేశించినట్లు సమాచారం అలాగే ఒక మహిళ టెక్నికల్ అసిస్టెంట్ కు రూ. 4 లక్షలకు రికవరీ చెల్లించాలని సూచించారు. ఇలా దాదాపు పది పంచాయతీలలో నిబంధనల మేరకు చేపట్టని. పనులు గుర్తించి వాటికి సంబంధించిన ఉపాధి సిబ్బంది నుంచి మొత్తం 45 లక్షలు రికవరీ చేయాలని నివేదిక ఎంపీడీవో కు పంపారు. ఈ నివేదికను చూసిన ఉపాధి సిబ్బంది దిక్కు తోసిన స్థితిలో నోటి వెంట మాట రాక కన్నీరే. కురిపించే స్థాయికి చేరుకున్నారు. మండలంలో 2006 సంవత్సరం నుంచి ఉపాధి పనులు జరుగుతున్నాయి అయితే ఇంత పెద్ద ఎత్తున రికవరీ రావడం ఈ 20 సంవత్సరాలలో ఇదే మొదటిసారి.

**కొసమెరుపు.**

పులిచెర్ల మండలంలో ఉపాధి సిబ్బందికి గురువారం డ్వామా. పిడి రవికుమార్ పనుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తారని ఏపీవో ఈసీ. ఐదు మంది టి ఏ లు కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 48 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. సాయంకాలం ఐదు గంటల సమయంలో విజిలెన్స్ నివేదిక రావడం జరిగింది. ఇలా ఉదయం సాయంకాలం, షాక్ ల మీద షాక్ తగలడంతో ఉపాధి సిబ్బంది పరిస్థితి. అగమ్య గోచరంగా మారింది ఏది ఏమైనా 2026 ఫిబ్రవరి 12 పులిచెర్ల మండలంలోని ఉపాధి సిబ్బందికి అచ్చురాని రోజయింది. నిద్రలేని రాత్రి గడపవలసి పరిస్థితి నెలకొంది.



# ప్రజల పక్షం వైయస్సార్ సిపి లక్ష్యం

**-పేదల బతుకుల్లో వెలుగు నింపేందుకు ఏర్పడిన పార్టీ వైయస్సార్ సిపి**

**-నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా వైయస్సార్ సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.....శ్రేణుల్లో నూతనోత్సాహం**

**-గుడివాడ రాజేందర్ నగర్ లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో 16 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-పార్టీ కార్యాలయాంలో జెండా ఆవిష్కరణ.**

**-వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు**



గుడివాడ, మార్చి 12 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గుడివాడ రాజేందర్ నగర్ లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు పండుగ వాతావరణంలో నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ కార్యాలయాంలో జెండా ఆవిష్కరించిన నాయకులు, కార్యకర్తలు,అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా అని పార్టీ నాయకులు స్పష్టంచేశారు.ఏ రాజకీయ పార్టీతో పొత్తులు లేకుండా,పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రతి ఎన్నికల్లోనూ ఒంటిరిగా పోటీ చేసి,విజయాలను సొంతం చేసుకున్న ఏకైక పార్టీ వైఎస్సార్సీపీ అని,అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అనునిత్యం ప్రజా పక్షంగానే వైఎస్సార్సీపీ అడుగులు ముందుకు వేసిందన్నారు.

సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడం మరియు ప్రజా సమస్యలపై పోరాడటం కొనసాగిస్తామని వైకాపా నేతలు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు పార్టీ పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తోందన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి పనిచేస్తున్నారని, రానున్న రోజుల్లో కూడా పార్టీని మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరం ఆయనకు అండగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోయినా అమలు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పటం హాస్యాస్పదం అన్నారు ప్రభుత్వానికి పోలీసులు తొత్తులుగా మారి ధర్నా చేసే హక్కు కూడా లేదన్న విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల తరపున నిలబడి పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను,సీనియర్ నాయకులు పాలేటి చంటి,కృష్ణాజిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెరుగుమాల కాళీ,మట్ట జాన్ విక్టర్,మట్టా కమల,పొట్లూరి కృష్ణారావు,రేమల్లి నీలాకాంత్,అడబాల అప్పారావు,అద్దేపల్లి పురుషోత్తం,లోయ రాజేష్,అగస్త్య కృష్ణమోహన్,చింతల భాస్కర్,ఎస్ కే బాజీ,చుండి బాబి,కరీముల్లా బేగ్,గోళ్ళ రామకృష్ణ,కొంకితల ఆంజనేయ ప్రసాద్,జ్యోతుల మణికంఠ,క్రేన్ బాబి,జెర్మియ,దుడ్డు చిన్న,రమణ కుమార్, చుండూరి శేఖర్,ఎస్కే సయ్యద్,పాగోలు రాఘవులు,కొడాలి శివ,పిన్నమనేని రాఘవేంద్రరావు,షమ్ము,జోషి,నిరుడు ప్రసాద్,కకొళ్ళు ప్రసాద్,మామిళ్ళ ఎలిష,బాబి,ఆడప హర్ష,సుంకర ప్రసాద్,మనమరెడ్డి దినేష్, సమోసాల నాని,జ్యోతుల సత్యవేణి,మూడెడ్ల ఉమా,రమీజా,హారిక,సురేఖ,సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



# వంటింటి వార్‌కు 'చెక్'..

## గ్యాస్ లేకుండానే సులభంగా వంటలు సహజ పదార్థాలతో నోరూరించే రుచులు అతివలకు తప్పనున్న వంటింటి శ్రమ



స్పెషల్ డెస్క్: ప్రతి ఇంటా ఇప్పుడు ఒకటే చర్చ. వంటింట్లో గ్యాస్ అయిపోతే? సిలిండర్ సమయానికి రాకపోతే? ప్రత్యామ్నాయం ఏంటి? వంటలు ఎలా? ఇదంతా ఎందుకంటే యూఎస్--ఇరాన్ యుద్ధం ప్రభావం ఇప్పుడు మన వంటింటి వరకూ వచ్చింది. ఎక్కడో జరుగుతున్న యుద్ధమే కావొచ్చు. కానీ ఆ వార్ కాస్తా ఎల్పీజీ సరఫరాను దెబ్బతీయడంతో ప్రతి ఇంటి సమస్యగా మారింది. ఈ సమస్య రోజురోజుకూ ముదురుతోంది. ఎన్ని రోజులు ఇది కొనసాగుతుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వంట గ్యాస్‌కు, వంటలకూ ప్రత్యామ్నాయాలు వెతుక్కోవడం తక్షణ పరిష్కారం. గ్యాస్ లేదంటే ముందుగా గుర్తొచ్చేది ఎలక్ట్రిక్ స్టవ్ (ఇండక్షన్ కుక్‌టాప్స్), ఎలక్ట్రిక్ కుక్కర్, సోలార్ కుక్కర్, ఇతర అప్లయెన్సెస్. ఇవి మార్కెట్లో విరివిగా దొరుకుతున్నా అందరికీ కొనే స్తోమత ఉండకపోవచ్చు. పల్లెల్లో కట్టెలు, బొగ్గు వంటివి ఇంధనంగా వాడుతున్నారు. పట్టణాల్లో వీటిని వాడటం సాధ్యం కాదు. ఉపకరణాలను కొనలేనివారు, సహజ ఇంధనాలను వాడలేనివారు, ఇంకా చెప్పాలంటే అందరూ.. ఇవేవీ అవసరం లేకుండానే సహజ పదార్థాలతో వంటలు ఎలా చేసుకోవచ్చో తెలుసుకుందామా..

### వంటింటి శ్రమను తగ్గించేలా..

స్టవ్‌తో పనిలేకుండా సహజ ఆహారంతో విభిన్న వంటకాలను నిమిషాల వ్యవధిలోనే తయారు చేసుకోవచ్చు. కొన్ని పచ్చళ్లు, పొడులు రోట్లో లేదా రాయిపై నూరుకోవచ్చు. మిక్సీ ఉంటే మిక్సీలోనూ కొన్ని వేసుకోవచ్చు. నూనెల వాడకం, వేపుళ్లు తగ్గించవచ్చు. వండటం, పాత్రలు శుభ్రం చేసుకోవడంలో మహిళలు ఎక్కువ కష్టపడాల్సిన పని ఉండదు. ఖర్చూ తగ్గుతుంది. ఇక రుచి అంటారా.. వేరుశనగ, నువ్వుల వంటి నూనె గింజల పొడులు వాడతాం కాబట్టి రుచి అద్భుతంగా ఉంటుంది.

### పూర్వకాలపు నిల్వ రోటి పచ్చళ్లు

ఒకప్పుడు స్టవ్ అవసరం లేకుండానే రోటి పచ్చళ్లు తయారుచేసుకునేవాళ్లు. నూనె తాలింపు కూడా చాలా వాటికి అవసరం లేదు. వేడి వేడి అన్నంలో వీటిని కలుపుకొని తింటే.. ఆ రుచిని మాటల్లో చెప్పలేం. పండు మిర్చి పచ్చడి, టమాటా పచ్చడి, కరివేపాకు పచ్చడి, క్యారెట్ పచ్చడి, మామిడికాయ కొబ్బరి పచ్చడి, దోసకాయ రోటి పచ్చడి, కరివేపాకు క్యారెట్ పచ్చి కొబ్బరి పచ్చడి, ఉల్లిపాయ కారం, దోసకాయ--మామిడి కాయ పచ్చడి, కొత్తిమీర పచ్చడి వంటివి ఇలా తయారుచేసుకోవచ్చు. మామిడి పిందెలతో కూడా నిల్వ రోటి పచ్చడి పెట్టుకోవచ్చు. పుట్న?నల పప్పు, చింతపండు, ఎండుమిర్చి వంటి వాటితో పచ్చడి చేయవచ్చు. పాలకూర, పుదీనా, కొత్తిమీర, ఉసిరి, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి నూరి గ్రీన్ చట్నీ చేసుకుంటే రుచిగా ఉంటుంది. పచ్చి పెసరపప్పు లేదా పెసర్లు, మొలకెత్తిన పెసర్లు, పొట్టు పెసరపప్పుతో పచ్చడి చేసుకోవచ్చు.

### పొడులు

ఎన్ని కూరలు ఉన్నా.. పొడులను వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ మజాయే వేరు. వెల్లుల్లి కారం, పెసరపప్పు పొడి, కంది పొడి, కారప్పొడి, నువ్వుల కారం మొదలైనవి త్వరగా చేసుకోవచ్చు.

### రెడీమేడ్ ఆవకాయ

మామిడి కాయ ఆవబద్దలు మన ఇళ్లలో ఉండే పెద్దలందరికీ తెలుసు. అప్పటికప్పుడు తయారుచేసుకుని అన్నంలో కలుపుకొని తినేయొచ్చు. క్యాలీఫ్లవర్ పచ్చడి, దోస ఆవకాయ, సొరకాయ వంటివి కూడా ముక్కలతో రెడీమేడ్‌గా చేసుకుని ఫ్రిజ్‌లో ఓ 10 రోజుల వరకు నిల్వ ఉంచుకుని వాడుకోవచ్చు.

### చాలా సులభంగా

బ్యాచిలర్లు చాలా సులభంగా, గ్యాస్ అవసరం లేకుండానే తయారుచేసుకునే పచ్చళ్లు చాలా ఉన్నాయి. ఉల్లి--నిమ్మ పచ్చడి, మామిడల్లం పచ్చడి (వేసవిలో వచ్చే మామిడి అల్లంతో), అల్లం కారం, ఉల్లిగడ్డ పచ్చడి, పచ్చిమిర్చి పచ్చడి, పచ్చి టమాటా పండ్లతో నిల్వ పచ్చడి వంటివి ఈ కోవలోకి వస్తాయి.

### మంచి ప్రత్యామ్నాయం

తుమ్మేటి రఘోత్తమరెడ్డి రచయిత, మిద్దెతోట ప్రచారకులు

కూరగాయలు, నూనె గింజల వంటి సహజ పదార్థాలు వాడతాం కాబట్టి వంటకాలు రుచికరంగా ఉంటాయి. సూక్ష్మ పోషకాలు అలాగే ఉంటాయి. సహజ ఆహార పదార్థాల్లో ప్రాణశక్తి ఉంటుంది. వాడే పదార్థాలు ఎవరి స్తోమతను బట్టి వారు ఎంచుకొనేవెసులుబాటు ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి మంచిప్రత్యామ్నాయం. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఖర్చూ తక్కువ.

### మిక్స్‌డ్ సలాడ్లు

మొలకలు (పెసలు, శనగలుమొదలైనవి), నానబెట్టిన పల్లీలు, క్యారెట్, బీట్ రూట్ తురుము, కీరదోస ముక్కలు, జామకాయ ముక్కలు, కాస్త నిమ్మరసం చల్లిబ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవచ్చు. ఫ్రూట్ సలాడ్లు (వీటిలో డ్రై ఫ్రూట్స్ కావాలంటే కలుపుకోవచ్చు)

### పెరుగు పచ్చడి

పెరుగు పచ్చడి చాలాసులభంగా చేసుకోగలిగేది. తాలింపు లేకపోయినాఫర్వాలేదు. ముల్లంగిపెరుగు పచ్చడి, పచ్చిపులుసు వంటివి అప్పటికప్పుడుతయారుచేసుకోవచ్చు.

### కొబ్బరి తురుముతో


పచ్చి కొబ్బరి తురుము, దంచిన పచ్చి మిర్చి కలిపి అందులో నిమ్మరసం వేసుకోవచ్చు. లేదంటే మామిడికాయ తురుము కలిపినా బాగుంటుంది. పచ్చి పెసరపప్పు,పచ్చి కొబ్బరి తురుము, క్యారెట్ తురుము, కీరా ముక్కలు, నిమ్మరసం, ఉప్పు కలుపుకొంటే కోసంబరి సిద్ధం.

### ఈ రెడీమేడ్ లడ్డూలు--తీపి పొడులు

కేవలం వంటలే కాదు టైమ్ పాస్‌కి, స్నాక్స్‌లా తినడానికి రెడీమేడ్‌గా లడ్డూలు, తీపి పొడులు తయారుచేసుకోవచ్చు. ఇవి పిల్లలకు చాలా బలమైన ఆహారం. మొక్కజొన్న పిండికి, బెల్లం కలిపి సత్తు పిండి తయారుచేసుకోవచ్చు. దానిపై బాదం, కిస్‌మిస్ వంటి డ్రైఫ్రూట్లు అలంకరణ చేసుకుని తినొచ్చు. వేరు శనగ పొడి, బెల్లం కలిపి పొడి చేసుకోవచ్చు. అటుకులు, పచ్చి కొబ్బరి తురుము, బెల్లం తురుముతోనూ లడ్డూ చేసుకోవచ్చు.

# మౌలిక సదుపాయాలకు ఏఐ దన్ను


## క్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కావాలి పెద్ద ఎత్తున నిపుణులైన కార్మికులకు డిమాండ్



చరిత్రలో ఎన్నడూ ఎరుగని స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేథ (ఏఐ) తోడ్పడుతోందని ఎన్‌విడియా వ్యవస్థాపకుడు, సీఈవో జెన్సెన్ హువాంగ్ చెప్పారు. ఇందుకోసం లక్షల కోట్ల కొద్దీ డాలర్ల పెట్టుబడులు అవసరమన్నారు. ఈ పరిణామాలతో నిపుణులైన కార్మికులకు భారీగా డిమాండ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఏఐని గతంలోలాగా ఏదో సాధారణ అప్లికేషన్‌లాగా పరిగణించడానికి లేదని, విద్యుత్తు.. ఇంటర్నెట్‌లాగా కీలకమైన మౌలిక సదుపాయంగా చూడాల్సిన పరిస్థితి ఉందని హువాంగ్ ఒక బ్లాగ్‌పోస్ట్‌లో చెప్పారు. 'మనం ఇప్పుడిప్పుడే నిర్మాణాన్ని మొదలుపెట్టాం. ఏదో, కొన్ని వందల కోట్ల డాలర్లను ఇన్వెస్ట్ చేశాం. కానీ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాలంటే ఇది సరిపోదు. లక్షల కోట్ల డాలర్లు కావాలి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అసాధారణ స్థాయిలో చిప్ ఫ్యాక్టరీలు, కంప్యూటర్ అసెంబ్లీ ప్లాంట్లు, ఏఐ ఫ్యాక్టరీలు నిర్మితమవుతున్నాయి. ఇదంతా కూడా మానవ చరిత్రలోనే అత్యంత భారీ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనగా మారబోతోంది' అని పేర్కొన్నారు.

### అయిదంచెల కేక్..

విద్యుత్, చిప్‌లు, మౌలిక సదుపాయాలు, మోడల్స్, అప్లికేషన్ల మేళవింపుతో కృత్రిమ మేథ అయిదంచెల 'కేక్'గా ఉంటుందని హువాంగ్ అభివరి?ంచారు. పరిశ్రమల్లో భారీ స్థాయి మార్పుల వల్ల సంప్రదాయ టెక్ రంగం పరిధికి వెలుపల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. 'ఈ మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు భారీ స్థాయిలో కారి?మకులు కావాలి. ఏఐ ఫ్యాక్టరీలకు ఎలక్ట్రీయన్లు, ప్లంబర్లు, పైప్‌ఫిట్టర్లు, స్టీల్‌వర్కర్లు, నెట్‌వర్క్ టెక్నీయన్లు, ఇన్‌స్టాలర్లు, ఆపరేటర్లు కావాలి. మంచి జీతభత్యాలు ఉండి, నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాలివి. అలాంటి నిపుణులకు కొరత నెలకొంది. ఈ పరివర్తనలో పాలుపంచుకునేందుకు కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీల్లాంటివేమీ అవసరం లేదు' అని హువాంగ్ చెప్పారు. సంప్రదాయ కంప్యూటింగ్ మోడల్‌ను కృత్రిమ మేథ ఏ విధంగా మార్చివేస్తోందనేది ఆయన వివరించారు. ఏఐ మోడల్స్ గతేడాది కీలకమైన దశలను దాటాయని పేర్కొన్నారు. ఔషధాల డిస్కవరీ , లాజిస్టిక్స్, కస్టమర్ సర?వసు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, తయారీ తదితర రంగాల్లో పెద్ద స్థాయిలో ఉపయోగపడుతోందని, ఆర్థికంగా ప్రయోజనాలను చేకూరుస్తోందని హువాంగ్ చెప్పారు. డీప్‌సీక్--ఆర్1లాంటి ఓపెన్ సోర్స్ మోడల్స్, ఏఐ వినియోగాన్ని మరింత వేగవంతం చేస్తున్నాయని కితాబిచ్చారు.




# వేసవికాలంలో రోజూ కొబ్బరినీళ్లను తాగాల్సిందే..



వేసవికాలం అనగానే మండే ఎండ, అధిక చెమట, అలసట, నీరసం వంటి సమస్యలు గుర్తుకు వస్తాయి. వేసవికాలంలో శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం చాలా అవసరం. చెమట ద్వారా శరీరం ద్రవాలను ఎక్కువగా కోల్పోతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలు పెరుగుతాయి. శరీరం హైడ్రెటెడ్ గా ఉండడం వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణక్రియ సరిగ్గా జరుగుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుంది. కనుక వేసవిలో ద్రవాలతో పాటు ద్రవాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ముఖ్యంగా బయట ఎక్కువగా పనిచేసే వారు ద్రవాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే చక్కెరలు ఎక్కువగా ఉండే శీతల పానీయాల కంటే కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

### డీహైడ్రేషన్ రాకుండా..

కొబ్బరినీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గడంతో పాటు శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి అందుతాయి. ఇది సహజమైనది, ఇందులో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వేసవికాలంలో కొబ్బరి నీటిని తాగడం వల్ల కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నీరు శరీరాన్ని త్వరగా హైడ్రేట్ చేస్తుంది. ఎండలో ఎక్కువగా తిరిగిన తరువాత కొబ్బరి నీటిని తీసుకోవడం మంచిది. చెమట కారణంగా శరీరం ముఖ్యమైన ఖనిజాలను కోల్పోతుంది. కొబ్బరి నీటిని తాగడం వల్ల పొటాషియం, సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం వంటి ఎలక్ట్రోలైట్స్ తిరిగి శరీరానికి అందుతాయి. శరీరంలో ద్రవసమతుల్యం పునరుద్దరించడంతో పాటు కండరాల నొప్పులు తగ్గుతాయి. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయి. అలసట, చర్మంపై రాషెస్, తలనొప్పి వంటి ఎండ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

### కిడ్నీ స్టోన్లకు పరిష్కారం..

వేసవిలో జీర్ణక్రియ సమస్యలు తలెత్తడం సహజం. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల దీనిలో ఉండే బయోఆక్టివ్ ఎంజైమ్స్, సహజ ఆల్కలైన్ గుణాలు జీర్ణాశయానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. దీంతో ఆమ్లత్వం, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. వేసవికాలంలో శక్తిని త్వరగా కోల్పోతూ ఉంటారు. అటువంటి సమయంలో కొబ్బరి నీటిని తాగడం వల్ల దీనిలో ఉండే సహజ చక్కెరలు, మెగ్నీషియం శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి. కొబ్బరి నీరు సహజంగానే డయురెటిక్ గా పని చేస్తుంది. ఇది మూత్రవిసర్జనను పెంచి శరీరంలో విషాలను, వ్యర్థపదార్థాలను బయటకు పంపుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్ల వంటి సమస్యలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా తయారవుతుంది. కొబ్బరి నీటిలో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరం మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది. కనుక ఈ నీటిని తాగడం వల్ల బీపీ అదుపులో ఉండడంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీరు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని కూడా మితంగా తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులు, క్రానిక్ కిడ్నీ డిసీజ్, అధిక రక్తపోటు, పొటాషియం ఉన్న ఆహారాలను మితంగా తీసుకునే వారు కొబ్బరి నీటిని వైద్యుల సూచన మేరకు తీసుకోవడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.



# పొట్టులోనే పుట్టెడు



వేసవితోపాటే తాటి ముంజల సీజన్ కూడా వచ్చేస్తుంది. మండే ఎండల నుంచి.. ఈ ఐస్ ఆపిల్ ఎన్నోరకాలుగా ఉపశమనం కలిగిస్తుంది. అయితే, చాలామంది తాటి ముంజల పైన ఉండే పొట్టును పక్కన పడేస్తుంటారు. కానీ, అందులోనే అసలైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు తాటి ముంజలపైన లేత పసుపు రంగులో ఉండే పల్చని పొట్టులో.. ఫైటోకెమికల్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి.. కణాల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పొట్టులో అధిక శాతం లభించే పీచు పదార్థం.. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. పేగుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. వేసవిలో వచ్చే మలబద్ధకాన్నీ నివారిస్తుంది. ఇక తాటి ముంజలు శరీరానికి ఎంత చలువ చేస్తాయో.. పైన ఉండే పొట్టుకూడా అంతే స్థాయిలో శరీర వేడిని తగ్గిస్తుంది. ఎండ వల్ల వచ్చే కడుపులో మంట, ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. వేసవిలో చెమటకాయలు, ఎర్రటి దద్దుర్లు లాంటివి పలకరిస్తాయి. ఈ చర్మ సమస్యలకు తాటి ముంజలపై ఉండే పొట్టుతో చెక్ పెట్టొచ్చు. ఈ పొట్టుతో నేరుగా చర్మంపై రుద్దడం వల్ల.. దురద, చెమటకాయలు తగ్గుతాయి. అయితే, ముంజలు లేతగా ఉన్నప్పుడే ఈ పొట్టు మృదువుగా, రుచిగా ఉంటుంది. ముంజలు ముదిరిపోతే.. పొట్టు కూడా వగరుగా మారుతుంది. జీర్ణం అవ్వడానికి సమయం పడుతుంది. కాబట్టి, లేత ముంజలపై ఉండే పొట్టును తినడమే మంచిది.

# అందాల రాశి అనడంలో సందేహమా?



క్రితం 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సమయంలో కాస్త చబ్బీగా కనిపించిన రాశి ఖన్నా ఇప్పుడు మాత్రం సన్నగా నాజూకుగా కనిపిస్తుంది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు రెగ్యులర్‌గా షేర్ చేస్తోంది. సన్నగా నాజూకుగా ఉన్న రాశి ఖన్నా ఫోటోలు ఈ మధ్య కాలంలో వైరల్ అవుతూ ఉన్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో కంటే కోలీవుడ్, బాలీవుడ్‌లో ఎక్కువ బిజీగా ఉంటుంది. దాదాపు మూడు ఏళ్ల తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు దూరంగా ఉన్న రాశి ఖన్నా తెలుగులో రీ ఎంట్రీకి సిద్ధం అయింది. రాశి ఖన్నా హీరోయిన్‌గా తెలుసు కదా అనే సినిమాతో రాబోతుంది. నిహారిక నాగ చైతన్య హీరోగా వచ్చిన థాంక్యూ సినిమాలో రాశి ఖన్నా చివరగా తెలుగు తెరపై కనిపించింది. మళ్లీ ఇన్నాళ్లకు సిద్దు జొన్నలగడ్డ హీరోగా రూపొందిన సినిమాలో ఈమె హీరోయిన్‌గా కనిపించబోతుంది. హీరోయిన్‌గా రాశి ఖన్నాతో పాటు 'తెలుసు కదా' సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి సైతం హీరోయిన్‌గా నటించింది. సిద్దు సినిమాలంటే యూత్‌లో మంచి బజ్ ఉంటుంది. అలాంటి హీరోకు జోడీగా నటించడం ద్వారా రాశి ఖన్నా మరోసారి టాలీవుడ్‌లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో రాశి ఖన్నా తాజాగా షేర్ చేసిన ఫోటోల గురించి ఆమె ఫాలోవర్స్‌తో పాటు మీడియా వర్గాల వారు, అభిమానులు తెగ ముచ్చటించుకుంటున్నారు. బ్లాక్ డ్రెస్‌లో స్కిన్ షో చేసిన రాశి ఖన్నా అందాల ఆరబోతకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి దశాబ్ద కాలం దాటింది. అయినా కూడా ఈమె అందం ఏమాత్రం తగ్గలేదు. పైగా ఈమె రోజు రోజుకు మరింత అందంగా కనిపిస్తుంది అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. థైస్ అందాలతో మతి పోగొడుతున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో రాశి ఖన్నా ఇలా అందంగా కనిపిస్తున్న ఫోటోలు రెగ్యులర్‌గా వస్తూనే ఉన్నాయి. అయితే రాశి ఖన్నా షేర్ చేసిన తాజా ఫోటోలు మాత్రం మరింత అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో రాశి ఖన్నా మెప్పించింది. రాశి ఖన్నా బాలీవుడ్‌లో బిజీగా ఉంటుంది. ది సబర్మతి రిపోర్ట్ సినిమాలో రాశి ఖన్నా నటించింది. బాలీవుడ్‌లో రాశి ఖన్నాకు ఆశించిన స్థాయిలో పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకోలేదు. యోధ సినిమాతో సైతం హీరోయిన్‌గా బాలీవుడ్‌లో రాశి ఖన్నా నటించింది. ఆ సినిమా కూడా రాశి ఖన్నాకు అంతగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. హిందీతో పాటు తమిళ్‌లో ఈ అమ్మడు పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో ఒక సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు తమిళ్‌లో ఒక సినిమాను చేస్తుంది. ఈ ఏడాదిలో రెండు సినిమాలతో రాశి ఖన్నా వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాదిలో ఈ అమ్మడు తెలుగులో కనీసం రెండు మూడు సినిమాలు అయినా చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఆగుతారా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.




# టాలీవుడ్ లో కన్నడ భామల డిమాండ్

హీరోయిన్ శ్రీనిధి శెట్టి కి ఎంతో టాలెంట్ ఉంది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి అందరికీ పరిచయమైంది శ్రీనిధి. కానీ ఆ సినిమాలు హీరో పాత్ర ప్రధానంగా తెరకెక్కడంతో శ్రీనిధి శెట్టి కేవలం గ్లామర్ పాత్రకే పరిమితమైంది. కెజిఎఫ్ సినిమాల్లో నటించడం ద్వారా శ్రీనిధికి పాన్ ఇండియా స్థాయిలో అటెన్షన్ అయితే వచ్చింది కానీ స్టార్‌డమ్ మాత్రం రాలేదు. కానీ రీసెంట్ గా తెలుగులో శ్రీనిధి చేసిన హిట్3 సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో ఆ సినిమా అమ్మడికి మంచి స్టార్ డమ్‌ను తెచ్చి పెట్టింది. హిట్3 సక్సెస్ తో శ్రీనిధి తెలుగులో బిజీ అయ్యే అవకాశాలు పుష్కలంగానే కనిపిస్తున్నాయి. అయితే ఇక్కడో ఇంట్రెస్టింగ్ విషయముంది. కన్నడ సినిమా నుంచి వచ్చిన రష్మిక మందన్నా, శ్రీలీల తమ కెరీర్ ను కన్నడలోనే మొదలుపెట్టారు కానీ ఎప్పుడైతే తెలుగు సినిమాలు చేశారో అప్పట్నుంచి వారికి విపరీతమైన స్టార్‌డమ్ వచ్చి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ అయ్యారు. రష్మిక, శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్ లో కూడా తమ సత్తా చాటుతున్నారు. రీసెంట్ టైమ్ లో సప్త సాగారాలు దాటి ఫ్రాంచైజ్ సినిమాలతో సక్సెస్ అందుకున్న రుక్మిణి వసంత్ కూడా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న డ్రాగన్ సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. డ్రాగన్ మూవీ షూటింగ్ కూడా పూర్తవకముందే రుక్మిణి డిమాండ్ టాలీవుడ్ లో బాగా పెరిగింది. దీంతో ఇప్పుడు శ్రీనిధి శెట్టి కూడా కన్నడ లో కెరీర్ ను స్టార్ట్ చేసి తెలుగులో స్టార్‌డమ్ అందుకున్న హీరోయిన్ల లిస్ట్ లో చేరింది. ఇక శ్రీనిధి విషయానికొస్తే ఆమె మధ్యలో కోబ్రా అనే తమిళ సినిమా చేసింది, కానీ అది శ్రీనిధికి అనుకున్న గుర్తింపు ఇవ్వలేదు. మూడేళ్ల తర్వాత ఆమె హిట్3తో తిరిగి సిల్వర్ స్క్రీన్ పై మెరిసి మంచి హిట్ తో పాటూ భారీ గుర్తింపును కూడా అందుకుంది. హిట్3 రిలీజ్ కు ముందే ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటూ సోషల్ మీడియాలో ఎంతోమందిని ఎట్రాక్ట్ చేసిన శ్రీనిధి గురించి అందరూ డిస్కస్ చేసుకున్నారు. హిట్3 సక్సెస్‌తో ఆల్రెడీ శ్రీనిధికి టాలీవుడ్ లో డిమాండ్ పెరిగింది. హిట్3 సక్సెస్ తో ఆమె వెంటనే స్టార్ హీరోయిన్ల లీగ్ లోకి ఎంటరయ్యే ఓ భారీ ఛాన్స్ దొరకడమే ఆలస్యం. ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ హీరోగా శ్రీనిధి శెట్టి తెలుసు కదా అనే సినిమా చేస్తోంది. ఈ సినిమాతో పాటూ కన్నడలో సుదీప్ తో ఓ సినిమా చేస్తోంది శ్రీనిధి.

# అందాల పాయల్ స్పెషల్ షో

ఆర్ఎక్స్ 100 సినిమాతో టాలీవుడ్‌లో జెండా పాతిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్‌పుత్ ఆ తర్వాత పలు సూపర్ హిట్ సినిమాల్లో హీరోయిన్‌గా నటించడంతో పాటు, టాలీవుడ్‌లో దశాబ్ద కాలం పలు సినిమాల్లో ఐటెం సాంగ్‌ను చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. అయితే ఈ యంగ్ బ్యూటీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవడంలో విఫలం అయింది. ఆర్ఎక్స్ 100 సినిమాలో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించడం ద్వారా ఈ అమ్మడి నటన ప్రతిభ ఏంటో అందరికీ తెలిసింది. సాధారణంగా హీరోయిన్స్ అందంతో గుర్తింపు దక్కించుకుంటారు. కానీ పాయల్ రాజ్‌పూత్ మాత్రం తన నటనతోనూ మంచి గుర్తింపు దక్కించుకుంది. కానీ ఆ గుర్తింపు కెరీర్‌కి అంతగా హెల్ప్ అవ్వడం లేదు అని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలకు పరిమితం అయిన పాయల్ రాజ్ పూత్ నుంచి ఆమె అభిమానులు కమర్షియల్ సినిమాలను ఆశిస్తున్నారు. కానీ ఆమెకు మాత్రం అలాంటి అవకాశాలు దక్కడం లేదు. ముందు ముందు అయినా పాయల్ కి స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కుతాయా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయిన్‌గా స్టార్‌డం దక్కించుకోక పోయినా, స్టార్ హీరోయిన్స్ రేంజ్‌లో ఇన్‌స్టాగ్రామ్‌లో 4.2 మిలియన్ ఫాలోవర్స్‌ను దక్కించుకుంది. సోషల్ మీడియాలో ఈమె ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అనడంలో సందేహం లేదు. రెగ్యులర్‌గా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు మరోసారి ఈమె ఫాలోవర్స్, ఫ్యాన్స్‌కి కిక్ ఇచ్చే విధంగా ఉన్నాయి. వాతావరణం బాగున్నప్పుడు, మీరు కొన్ని ఫోటోలు తీయడానికి మిమ్మల్ని మీరు ప్రేరేపించుకుంటారు... అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అందమైన ఫోటోలను షేర్ చేసింది. అందమైన ఫోటోలను తీయించుకోవడంలో పాయల్‌కి ప్రేరణ ఉన్నట్లుగానే, ఆమె ఫోటోలను చూడటం వల్ల అభిమానులకు, ఆమె ఫాలోవర్స్‌కి కచ్చితంగా పాజిటివ్ ఎనర్జీ అనేది వస్తుంది అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజా ఫోటోల్లో ఈ అమ్మడి అందం అందరిని ఆకర్షిస్తుంది.



సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లో థైస్ అందాలను చూపిస్తూ, క్లీ వేజ్ షో తో పాయల్ రాజ్‌పూత్ ఎప్పటిలాగే ఫాలోవర్స్‌ను చూపు తిప్పనివ్వడం లేదు. సాధారణంగానే పాయల్ ఫోటోలు షేర్ చేస్తూ చూపు తిప్పడం కాస్త కష్టమే. అలాంటిది ఇలా స్కిన్ షో చేస్తే, స్పెషల్ షో చేస్తే పాయల్ అందానికి ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. ఇంతటి అందానికి ఇండస్ట్రీలో దక్కిన గుర్తింపు చాలా తక్కువ అని, పాయల్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అంటూ అభిమానులతో పాటు అంతా కూడా కామెంట్ చేస్తున్నారు.

# ఆ టైమ్ లో బాలీవుడ్ ను వదిలేద్దామనుకున్నా



రీసెంట్ గా కీర్తి సురేష్ నటించిన బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వామికా గబ్బి ఆ సినిమాతో మంచి గుర్తింపే దక్కించుకుంది. సుధీర్ బాబు హీరోగా పదేళ్ల కిందట వచ్చిన భలే మంచి రోజు సినిమాలో హీరోయిన్ గా నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన వామికా గబ్బి ఆ తర్వాత ఇక్కడ కనిపించలేదు. వామికా ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 20 ఏళ్లవుతుంది. కెరీర్ స్టార్టింగ్ లో జూనియర్ ఆర్టిస్టుగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసిన వామికా ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తూ కెరీర్ లో ముందుకెళ్తుంది. రీసెంట్ గా కీర్తి సురేష్ నటించిన బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వామికా గబ్బి ఆ సినిమాతో మంచి గుర్తింపే దక్కించుకుంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే వామికాకు ప్రస్తుతం ఆఫర్లు బాగానే వస్తున్నాయి. త్వరలోనే వామికా నుంచి వరుస సినిమాలు రానున్నాయి. భలే మంచి రోజు తర్వాత ప్రస్తుతం తెలుగులో అడివి శేష్ తో కలిసి జీ2 సినిమాలో నటిస్తోంది వామికా. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్‌మెంట్.. శివరాజ్ కుమార్‌పై విమర్శల వెల్లువ! తెలుగు, తమిళ, పంజాబీ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తున్న వామికా సినిమాలతో పాటూ వెబ్ సిరీస్‌ల్లో కూడా నటిస్తోంది. రీసెంట్ గా వామికా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లోకెక్కింది. ప్రస్తుతం పలు భాషల్లో బిజీగా ఉన్న వామికా 2019లో బాలీవుడ్ ను వదిలి వెళ్లిపోవాలని అనుకున్నట్టు కామెంట్ చేసి అందరినీ ఆశర్చపరిచింది. అయితే బాలీవుడ్ ను విడిచి వెళ్లాలనుకోవడానికి రీజన్ ను మాత్రం వామికా బయటపెట్టలేదు. దాంతో పాటూ తాను కేవలం లండన్ వెళ్లేందుకు మాత్రమే 83 అనే సినిమాలో చిన్న క్యారెక్టర్ లో నటించానని, ఆ ఎక్స్‌పీరియెన్స్ తనలో యాక్టింగ్ పట్ల ఇష్టాన్ని పెంచిందని వామికా వెల్లడించింది. కబీర్ ఖాన్ దర్శకత్వంలో తెరకెక్కిన 83 సినిమాలో వామికా అన్ను లాల్ పాత్రలో కనిపించింది.

# శ్రీలీల బౌన్స్ బ్యాక్ అవుతుందా..?



ఇక నెక్ట్స్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది. స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్ట్స్ సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్‌మెంట్.. శివరాజ్ కుమార్‌పై విమర్శల వెల్లువ! ఇక నెక్ట్స్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్ట్స్ సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి. టాలీవుడ్ డాన్సింగ్ క్వీన్ గా శ్రీలీల ఇప్పటికే టాప్ లీగ్ లో ఉండగా ఇక నెక్ట్స్ సినిమాలు కూడా ఆమె కి హిట్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తే తప్పకుండా మళ్లీ శ్రీలీల తిరిగి ఫాంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఒకటి రెండు ఫ్లాపులు పడితే వెనక్కి తగ్గే టైపు తను కాదని ఇప్పటికే ప్రూవ్ చేసిన శ్రీలీల రాబోతున్న సినిమాలకు ఆమెకు అంత మంచిగా కలిసి రావాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .